

# మున్సిపల్ ఎన్నిలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ రాణి కుముదిని

7వ పేజీలో...


# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 03, ఫిబ్రవరి 2026 16 పేజీలు





# బీ ఫామ్‌ల గోల

2లో..

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులలో గందరగోళం
- ఒక్కొక్క వార్డులో 4 నుండి 6 కాంగ్రెస్ అభ్యర్థులే
- రెండు గ్రూపులతో నలిగిపోతున్న అభ్యర్థులు
- నేటితో తేలనున్న అభ్యర్థిత్వాలు
- ప్రధాన పార్టీలకు రెబల్స్ బెడద
- విత్ డ్రాల కై సామ దాన దండోపయాలు
- కాంగ్రెస్ పార్టీ రెండు వర్గాల గొడవతో
- పుంజుకోనున్న బిజెపి సీట్లు
- బిఆర్ఎస్ అభ్యర్థులకు పెరగనున్న ఓట్లు
- అయోమయంలో కాంగ్రెస్ అభ్యర్థులు, ఓటర్లు
- కాలయాపనతోనే తగ్గుతున్న కాంగ్రెస్ గ్రాఫ్

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల సంబంధించి ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేయగానే మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులుగా పోటీ చేయనున్న ఆశావాహులు ప్రచారాలు మొదలుపెట్టాగా కాంగ్రెస్లో రెండు వర్గాలు చేత ఒక్కొక్క వార్డులో నాలుగు నుండి ఆరు నామినేషన్లు పడడంతో ఎవరికి టికెట్ వస్తదో తెలియక అయోమయంలో ఓగిసలాడుతూ ఏమి చేయాలో తెలియక తికమాక పడుతున్నారు. గతంలో ఓడిపోయిన అభ్యర్థుల కు నేడు కాంగ్రెస్ పార్టీనా టికెట్టు రాకపోతే స్వతంత్రంగా నైనా పోటీ చేస్తామని తెలుపడంతో పాటు, బిజెపి , బి ఆర్ఎస్ కు మద్దతు కూడా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని కరాకండిగా తెల్పడం గమనార్హం.

జగిత్యాల జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు ఉన్నాయి. జగిత్యాల కోరుట్ల మెట్పల్లి రాయికల్ ధర్మపురి ఉండగా జగిత్యాల మున్సిపల్ లో 50 వార్డులు ఉండగా ధర్మపురి మున్సిపల్ లో 15 వార్డులు కోరుట్ల మున్సిపాలిటీలో 33 వార్డులు మెట్పల్లి మున్సిపాలిటీలో 26 వార్డులు రైకల్ మున్సిపాలిటీలో 12 వార్డులు ఉన్నాయి. కాలా జగిత్యాల మున్సిపాలిటీలో 94, 800, ఓట్లు ధర్మపురి మున్సిపాలిటీలో 14035 ఓట్లు

- పార్టీలు మారుతున్న నాయకులు
- అయోమయంలో కార్యకర్తలు
- కొత్త నాయకుల హంగామా పాత వారికి పంగనామం



2లో..

# జంపింగ్ జపాంగ్

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త :** మున్సిపల్ కార్పొరేషన్ నామినేషన్ ప్రక్రియ ముగియడంతో కథ సుఖాంతం అనుకున్న పార్టీల అధినాయకత్వానికి బీఫాంల గొడవ కంట్లో నలుసులా తయారయ్యిందనే చెప్పుకోవచ్చు. పార్టీ టిక్కెట్టు ఆశించి నామినేషన్లు వేసిన ఆశావహులు తమకు కాకుండా వేరే వారికి టిక్కెట్ కేటాయిస్తుండడంతో పార్టీలు మారుతున్నట్లు సమాచారం..బీఫాం కేటాయించే షరతు మీద ఆశావహులు పార్టీలు మారుతుండడంతో కొత్త, పాతల కలయికతో క్యాడర్ లో అయోమయం నెలకొంటున్న పరిస్థితులు కనబడుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.నమ్మకం పెట్టుకుంటే ద్రోహం చేశారని కొందరు, నన్ను కాదని వేరే వారికి టిక్కెట్ ఇచ్చారని మరొకరు, ఇలా దాదాపు అన్ని పార్టీల్లో అటు, ఇటు పార్టీలు మారుతున్న జంపింగ్ జపాంగ్ నాయకులపై ప్రత్యేక కథనం.



2లో..

# లింగంపల్లిలో యథచ్చేగా అక్రమ ఇసుక రవాణా

- ఆదివారం సెలవుదినం కావడంతో ఇసుక దందా
- గ్రామపంచాయితీ ట్రాక్టర్‌తో, ఇళ్ల నిర్మాణానికి సరఫరా
- వాగులో ఇసుక నింపేందుకు భారీగా కూలీల నియామకం
- మూలవాగు నుంచి తరలించేందుక సిద్దంగా ఉన్న ఇసుక డంప్‌లు
- ఇసుక అక్రమ రవాణ దందాకు పాల్పడుతున్న ప్రజాప్రతినిధులు
- సమాచారం ఉన్నప్పటికీ, పట్టించుకోని రెవెన్యూ, పోలీసు విభాగాలు
- కలెక్టర్, ఎస్పీ దృష్టిసారిస్తేనే అక్రమ ఇసుక రవాణకు అడ్డుకట్ట

వేములవాడ రూరల్, ప్రభాతవార్త రూరల్

మండలం లింగంపల్లి గ్రామ కేంద్రంగా యథచ్చేగా, అక్రమ ఇసుక దందా మూడు పువ్వులు, ఆరు కాయలుగా నడుస్తోంది. మూలవాగులో నుంచి ఇసుక ను అక్రమంగాతోడేస్తున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా ఎలాంటి అనుమతులు లేకుండానే ఇసుకను

# బి ఫామ్ గోల..


మొదటి పేజీ తరువాయి..

రైకల్ మున్సిపాలిటీలో 13,084 ఓట్లు కోరుట్ల మున్సిపాలిటీలో 63507 ఓట్లు మెట్పల్లి మున్సిపాలిటీలో 46201 ఉన్నాయి. కాగా జగిత్యాల మున్సిపాలిటీలో మాత్రం రసవత్తరమైన రాజకీయం నడుస్తున్నది. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ,మాజీ మంత్రి జీవన్ రెడ్డికి ఎలాంటి సమాచారం లేకుండా కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి నీ కలిసి పార్టీలో చేరుతున్నట్లు తెలుపడంతో పాటు అభివృద్ధి కోసమే కలిసినానని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చెప్పుకుంటూ అప్పటినుండి ఇప్పటికే కాంగ్రెస్ పార్టీకి విధేయుడు గానే ఉంటున్నాడు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాత్రం నాకు ఎలాంటి సమాచారం లేకుండానే కాంగ్రెస్ పార్టీలో చేరడం ఎంతవరకు సమంజసం అని తీవ్రంగా విభేదిస్తున్నాడు. గత 40 సంవత్సరాల నుండి పార్టీకి సేవ చేస్తూ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నామని జీవన్ రెడ్డి తెలుపుతూ కార్యకర్తల కష్ట సుఖాలు తెలుసునని వారికి అండగా ఉండి అన్ని విధాల ఆదుకోవడం నా బాధ్యత అని ఇప్పుడు జరిగే ఎన్నికలలో 50 వార్డులలో కాంగ్రెస్ కార్యకర్తలకి సీట్లు వస్తే గెలుపు దిశగా ఉన్నారని మీరు అందరికి టికెట్లు కావాలని అప్పటి నుండి ఇప్పటివరకు జీవన్ రెడ్డి కాంగ్రెస్ అధిష్టానంతో తెలుపుతున్నప్పటికి అధిష్టానం మాత్రము ఇద్దరి చెరి సగం బి బిఫారాలు తీసుకోమని తెలపడం తో పాటు ఏ ఈక్వేషన్ ఇచ్చిన జీవన్ రెడ్డి వర్గం ఒప్పుకోవడం లేదు ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీ టికెట్లు పంపాకాల విషయంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా ఉంటే అనేక సీట్లు సాధించుకునే అవకాశాలు ఎంతగానో ఉన్నాయి. కాంగ్రెస్లో రెండు వర్గాలు ఉండడం చేత టికెట్లు ఆలస్యం కావడంతో పాటు ఇవ్వడంతో మిగతా5 అభ్యర్థులు పోటీలో ఉండి సగం ఇండిపెండెంట్ లో గుర్తులతో పోటీ చేస్తారా అది ఇస్తాను ఒత్తిడి చేస్తే పోతుంది విరమించుకుంటారా లేదా ఏమైనా డబ్బులకు లొంగి పోటీ నుండి విరమించుకుంటారు వేసి చూడాల్సి ఉన్నది. కాంగ్రెస్ నుండి రెండు వర్గాలు ఐకమత్యంగా లేని చోట కాంగ్రెస్కు ఓట్లు వేసే ఓటర్లు బీజేపీ పార్టీకి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్లో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి మధ్య పార్టీ రెండు గ్రూపులుగా ఉండడంతో జిల్లా కేంద్రంలో కొందరు మైనార్టీలు ఏ వైపు ప్రచారం చేయాలో తెలియక ఎంఐఎం పార్టీ నుండి 8 మంది అభ్యర్థులు నామినేషన్లు వేసినారు. కాంగ్రెస్లో రెండు వర్గాలు ఉండడం చేత తీవ్రంగా నష్టపోవడమే కాకుండా బిజెపి తో పాటు ఎంఐఎం ఓట్లు పొందడంతో పాటు సీట్లు కూడా పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. చాలా కాంగ్రెస్ పార్టీలో రెండు వర్గాల నుండి 4 నుండి 6 వ్యక్తులు నామినేషన్ వేయగా అందులో ఒకరికి టికెట్ వచ్చిన పిదప మిగతా వ్యక్తులు రెబల్గా ఉంటే తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉన్నదని బిడ్డ పెట్టుకోవడానికి తీవ్ర ప్రయత్నాలతో పాటు డబ్బులు ఇవ్వడానికి భరోసాలు చేయాలా అభ్యర్థులు మాత్రం ససేమీరా అంటున్నారు. కాగా అధిష్టానం మాత్రం రెండు వర్గాలలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు మాజీ మంత్రి జీవన్ రెడ్డికి ఎవరికైనా బీఫారాలు ఇవ్వాలో తెలియక చివరిదాకా అధిష్టానం కాలయాపన చేయడంతో అభ్యర్థులలో ఓటర్లలో అయోమయం నెలకుంది. అధిష్టానం మాత్రం జగిత్యాల లో గెలిచే గుర్రాలకి టికెట్లు ఇవ్వాలని తెలపడంతో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు 30 బి పారాలు మాజీ మంత్రి జీవన్ రెడ్డికి 20 బి పారాలు అందజేసే ఆలోచన లో అధిష్టానం ఉన్నట్లు తెలుస్తుంది.జై చాలా జిల్లా కేంద్రంలో వార్డుకు చెందిన బొల్లి శేఖర్ అనే వ్యక్తి కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ వస్తదో రాదో అని సంజయ్ కుమార్ వర్గానికి చెందిన వ్యక్తికి టికెట్ వస్తుందని సూచనప్రాయంగా తెలియడంతో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఇంటికి వచ్చి పది సంవత్సరాల నుండి పార్టీకి సేవ చేస్తున్న నాకు ఇప్పుడు టికెట్ రాకపోతే ఎలా అంటూ డిజిల్ పోసుకొని ఆత్మ అత్యాయత్నానికి ప్రయత్నించగా పక్కనే ఉన్న మిత్రులు అడ్డుకొని ఆత్మహత్య యత్నాన్ని నిలిపివేశారు. ఇలా ఎందరో అభ్యర్థులు నామినేషన్లు వేసి టికెట్లు రాకపోతే ఎలాంటి సంఘటనలు ఎన్ని జరుగుతాయో తెలియడం లేదని పలువురు అభిప్రాయ పడుతున్నారు. మంగళవారం నామినేషన్ ఉప సంహరణకు చివరి కావడంతోపాటు నామినేషన్ వేసిన అభ్యర్థులకు ఆయా పార్టీలు బీఫాంలో అందజేసే రోజు కూడా చివరిది కావడంతో మంగళవారం రోజున ఎవరికి టికెట్లు వస్తాయో ఎవరికి రావు ఎవరు నామినేషన్లు ఉపసంహరించుకుంటారో ఎవరు అలాగే ఉంచుకొని స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతారో తెలియడం లేదు. అభ్యర్థులు మాత్రం టికెట్లు నాకే వస్తదని వార్డులలో తీవ్రంగా ప్రచారం చేయడం హామీలు ఇవ్వడం డబ్బులు ఖర్చు పెట్టుకున్నట్లు సమాచారం. టికెట్లు రాని ఎడల ఎలా ముందుకు వెళదామని ఏం చేద్దాం అని సమాలోచనలు చేస్తున్నారు ఇప్పటికైనా కాంగ్రెస్ అధిష్టానం కాంగ్రెస్ కార్యకర్తలను గుర్తించి అనేక సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న వ్యక్తులకు గతంలో కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన వ్యక్తులను గుర్తించి వారికే టికెట్లు ఇవ్వాలని పలువురు అభిప్రాయ పడుతున్నారు.



# లింగంపల్లిలో యథేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా

మొదటి పేజీ తరువాయి..



భారీగా తరలిస్తున్నారు. ఆదివారం సెలవు దినంను కేంద్రంగా చేసుకుని, రెవెన్యూ అధికారులు అటువైపు చూడకుండా అక్రమ ఇసుక రవాణాకు తెరలేపారు. వేములవాడ రూరల్ పోలీసుల కళ్లుగప్పి, ఇసుక అక్రమ రవాణాకు ఏకంగా ప్రజాప్రతినిధులే శ్రీకారం చుట్టడం పలు విమర్శలకు తావిస్తోంది. అక్రమంగా ఇసుకను వాగులోంచి తోడి, ట్రాక్టర్లలో నింపేందుకు కూలీలను సమకూర్చి, వారికి భారీగా చెల్లింపులు చేపడుతున్నారు. ఆదివారం అక్రమ ఇసుక రవాణాపై, స్థానిక గ్రామస్తులు వాపోతున్నారు. ప్రభుత్వం అక్రమ ఇసుకరవాణాపై కఠినంగా వ్యవహరిస్తామని చెబుతున్నప్పటికీ, ప్రజాప్రతినిధులే ఇసుక అక్రమ రవాణాలో పాత్రదారులుగా ఉండటంపై మండిపడుతున్నారు. గ్రామంలో నుంచి ఇప్పటికే వేల టన్నుల ఇసుకను ర్యాంపుల పేరుతో తరలించడం, ఇది చాలనదన్నట్లు అక్రమంగా సెలవు దినం పేరుతో అధికారుల కళ్లుగప్పి, అక్రమ ఇసుక రవాణాకు పాల్పడటంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇసుక అక్రమ రవాణాపై పోలీసులకు సమాచారం ఉన్నప్పటికీ, ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై అనుమానాలు వ్యక్త మవుతున్నాయి. అధికారులకు తెలిసే ఇంత బరితెగింపుగా ఇసుక అక్రమ రవాణ సాగుతోందనే విమర్శలు ఉన్నాయి. గత కొంతకాలంగా గ్రామంలో ప్రజా ప్రతినిధులు, ఎలాంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్లతో ఇసుక రవాణాకు పాల్పడుతున్నారని గ్రామస్తులు ఫిర్యాదు చేస్తున్నారు.

**గ్రామ పంచాయితీ ట్రాక్టర్ తో అక్రమ ఇసుక తరలింపు..**

లింగంపల్లి గ్రామపంచాయితీకి కేటాయించిన ప్రభుత్వ ట్రాక్టర్ తో, గ్రామంలోని వాగునుంచి అక్రమంగా పలు ఇళ్ల నిర్మాణానికి ఇసుకను తరలిస్తున్నారు. ఈ వ్యవహారం కొంతకాలంగా నడుస్తున్నా, పట్టించుకోవాల్సిన వేములవాడ రూరల్ మండల రెవెన్యూ, పోలీసు యంత్రాంగం తమకేమి తెలియదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. గ్రామపంచాయితీ సిబ్బంది నేరుగా, వాగులోకి గ్రామపంచాయితీ ట్రాక్టర్ ను దింపి, అక్రమంగా ఇసుక ను అదే ట్రాక్టర్ తో ఇళ్ల నిర్మాణానికి తరలిస్తున్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గం చేపడుతున్న బరితెగింపు వ్యవహారంపై జిల్లా కలెక్టర్, ఎస్పీ దృష్టిసారించి, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుని, ట్రాక్టర్ ను సీజ్ చేయాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# జంపింగ్ జపాంగ్

మొదటి పేజీ తరువాయి..

**పార్టీలు మారుస్తున్న నాయకులు:**

అందరికంటే ఎక్కువగా జంపింగ్ జపాంగ్ నాయకుల వల్ల నష్టపోతున్న పార్టీ ఏదైనా ఉందంటే అది ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ అనే చర్చ నగరంలో కొనసాగుతుంది..గత సాధారణ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పో వడంతో క్రమక్రమంగా ప్రభావం కోల్పోతున్నదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికార మార్పిడి జరిగిన నాటి నుండి నాయకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పార్టీలలోకి వెళ్లడం మొదలుపెట్టారు. నమ్ముకున్న కార్య కర్తలు ఎందుకిలా అని అడిగితే అభివృద్ధి కోసం అంటూ జవాబు చెప్పుండటంతో ఏమి అనలేని పరిస్థితి నెలకొందనే పార్టీల అధిష్టానం వర్గాల్లో చర్చ కొనసాగుతుంది. నేరుగా కాకున్నా చాటుగా అయినా సరే ఎవరి అభివృద్ధి కోసం అంటూ గుసగుసలు వినిపిస్తుండటం గమనార్హం.

**అయోమయంలో కార్యకర్తలు:**

నాయకులు వారు దారి వారు చూసుకుంటుండడంతో సామాన్య కార్యకర్తల భవిషత్తు అగమ్యగోచరంగా మారిందనటంలో సందేహం అక్కర్లేదేమో అనే వార్తలు వినిపిస్తున్నాయి.భజన మండలి భక్తులను వెంట తీసుకువెళ్తున్న నాయకులు, నిజాయితీగల కార్యకర్తలను మాత్రం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాత నాయకులు వారి స్వార్థం కోసం పార్టీని విడిచి వెళ్లినా, అధినాయకత్వం మీద నమ్మకంతో ఇంకా పార్టీలోనే కొనసాగుతున్న కార్యకర్తలు ఎందరో ఉన్నారు. అయితే రేపటి రోజున ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితుల్లో, సరైన దారి చూపే నాయకుడు లేక కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నట్లు తెలుస్తోంది.

**కొత్త నాయకుల హంగామా:**

పాత నాయకులు వెళ్ళడంతో మొదలైన అయోమయం, కొత్త నాయకుల రాకతో గందరగోళంగా నెలకొన్నట్లు తెలుస్తోంది...కొత్తగా పార్టీలోకి వచ్చిన నాయకులుగాని,కొత్తగా బాధ్యతలు చేపట్టిన నాయకులు గానీ తమ వారిని మాత్రమే ముందుకు తీసుకెళ్తూ, అధిష్టానం దృష్టిలో పడేందుకు పూర్తి స్థాయిలో హంగామా సృష్టిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తమకంటూ ప్రత్యేక కోటరీని నిర్మిస్తూ, భవిష్యత్తులో తమకు ఎదురులేకుండా చేసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారని విశ్వసనీయ వర్గాల సమాచారం. అయితే పార్టీ అంతర్గత వ్యవహారాలు చక్కదిద్దే పని పక్కన పెట్టి, వారి పదవులను కాపాడుకునేందుకే కొత్త నాయకులు హంగామా సృష్టిస్తున్నారని గుసగుసలు వినబడుతున్నాయి.

**పాత వారికి పంగనామం:**

కొత్తగా పార్టీలోకి చేరిన నాయకుల వల్ల పార్టీని నమ్ముకొని ఉన్నవారికి అవకాశాలు తగ్గుతున్నాయని ఎక్కువ మంది సీనియర్ నాయకులు, కార్యకర్తల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి.

కన్నతల్లి లాంటి పార్టీని వదిలేసి వచ్చిన వారికి పెద్దపీట వేస్తూ, తమను అవమానిస్తున్నారని పార్టీల అంతర్గత సమావేశాల్లో అభ్యంతరాలు లేవనెత్తుతున్న పరిస్థితి అన్ని పార్టీల్లోనూ కనిపిస్తున్న, వినిపిస్తున్న ఆరోపణలు ఉన్నాయి.గెలుపు మాత్రమే లక్ష్యం అంటూ అందరినీ చేర్చుకుంటే, తమ పరిస్థితి ఏమిటని సీనియర్ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎన్నికలప్పుడు కోసం పార్టీలు మారుతున్న నాయకులతో కార్యకర్తలే కాదు, అధిష్టానానికి కూడా నష్టమే అనేది రాజకీయ విశ్లేషకుల మాట. ఏది ఏమైనా కేవలం స్వలాభం కోసం,వారి అభివృద్ధి కోసం మాత్రమే ఎక్కువ శాతం నాయకులు గోడ మీద పిల్లుల పార్టీలు మారుతూ జంపింగ్ జపాంగ్ అనే పదానికే కొత్త అర్థం తీసుకువస్తున్నట్లు బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి.అటువంటి నాయకులతో తస్మాత్ జాగ్రత్త అంటూ సందేట్లో సడేమియాల సలహాలు ఎన్నికల సమయంలో కాస్త ఆటవిడుపు అనుకోవచ్చేమో.

# సరస్వతి అంత్య పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తవద్దు

**-దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్**

**-సరస్వతి అంత్య పుష్కరాలకు 30 కోట్ల బడ్జెట్..!**

**- 8 రోజుల్లో అంచనాలు సమర్పించాలని ఆదేశాలు..**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

సరస్వతి అంత్య పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ అన్నారు. సోమవారం సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్ల పై దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్, రాష్ట్ర ధార్మిక సలహాదారు గోవింద హరితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్ కు ఐడీఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ మాట్లాడుతూ..కాళేశ్వరంలో గత సంవత్సరం సరస్వతి పుష్కరాలు అంగరంగ వైభవంగా నిర్వహించామని, లక్షలాది మంది భక్తులు త్రివేణి సంగమంలో పుష్కర స్నానాలు ఆచరించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఈ సంవత్సరం మే 21 నుండి నిర్వహించబోయే సరస్వతి అంత్య పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పా ట్లు చేయాలన్నారు. సరస్వతి అంత్య పుష్కరాల నిర్వహణకు ప్రభుత్వం సుమారు 30.60 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరి గిందని తెలిపారు. లక్షలాది భక్తులు అంత్య పుష్కరాలలో పుణ్య స్నా నాలు ఆచరించడానికి వచ్చే అవకాశం ఉందని, భక్తుల సౌకర్యార్థం త్రాగు నీరు, మరుగు దొడ్లు, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణతో పాటు విద్యుత్ సరఫరా, దేవస్థానం ప్రాంగణంలో భక్తుల క్యూలైన్ల ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

### రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని

### మున్సిపల్ ఎన్నికల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

### హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

*సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త*

మున్సిపల్ ఎన్నికలకు కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని అన్ని జిల్లాల కలెక్టర్లతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచారు. కలెక్టరేట్ నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ పురపాలక ఎన్నికలను షెడ్యూల్ ప్రకారం కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల ప్రకటన, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు నిబంధనల ప్రకారం జరగాలని సూచించారు. పోలింగ్ కు అవసరమైన మేర బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పత్రాలు సిద్ధం చేసుకోవాలని, పోలింగ్ బృందాలు, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద స్ట్రాంగ్ రూమ్ లలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. కౌంటింగ్ ముగిసిన తర్వాత మున్సిపాలిటీలలో చైర్ పర్సన్, కార్పొరేషన్లలో మేయర్ ఎన్నిక కోసం సంసిద్ధం కావాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, ప్రవీణ్, అన్సార్, మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు



# నేరాలు-దారుణాలు

## గూడూరు లో విషాదం

### -- గుండెపోటుతో సివిక్స్ లెక్చరర్ మృతి

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ మండలం గూడూరు గ్రామానికి చెందిన నన్నబోయిన శ్రీశైలం (47) ఎంజెపి జూనియర్ కళాశాలలో గుండెపోటుతో మృతి చెందాడు. సోమవారం ఉదయం క్లాస్ రూమ్ లో హాజరు తీసుకుంటుండగా హఠాత్తుగా గుండె పోటు రావడంతో కుప్పకూలిన శ్రీశైలం ను, తోటి లెక్చరర్ లు, స్థానిక కమలాపూర్ హాస్పిటల్ కు తరలించగా అక్కడి నుండి అంబులెన్స్ ద్వారా హన్మకొండ ప్రైవేట్ హాస్పిటల్ కి తీసుకువెళ్లగా అక్కడ డాక్టర్లు పరీక్షించి చనిపోయాడని నిర్ధారణ చేశారు. కుటుంబ సభ్యులు కన్నీటి





మున్నీరు తో విలపించారు. గ్రామస్తులు, కళాశాల ప్రిన్సిపల్ కవితా రెడ్డి, తోటి లెక్చరర్స్, సిబ్బంది, విద్యార్థులు కన్నీరు మున్నీరయ్యారు. శ్రీశైలం మృతి కళాశాలకు తీరని లోటు అని అన్నారు. శ్రీశైలం కళాశాల ప్రారంభం నుండి దాదాపు గత పది సంవత్సరాలుగా అదే కాలేజీలో సివిక్స్ లెక్చరర్ గా పనిచేస్తున్నాడు. శ్రీశైలం కు భార్య, ఇద్దరు కుమారులు ఒక కుమార్తె కలదు. శ్రీశైలం మృతితో కుటుంబ సభ్యులు షాక్‌కు గురయ్యారు. పొలిటికల్ సైన్స్ లో పి.హెచ్.డి డాక్టరేట్ పొందిన శ్రీశైలం మృతి కాలేజీ కి, గ్రామానికి తీరని లోటు అని, శ్రీశైలం మృతికి సంతాపం తెలియజేస్తూ, కుటుంబ సభ్యులకు గ్రామస్తులు సానుభూతి తెలిపి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

## పారిశుద్ధ్య సిబ్బంది సమ్మె నోటీస్

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడులను అమలు చేయడానికి ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేయాలని కోరుతూ పారిశుద్ధ్య కార్మికులం సమ్మెకు



తలపెట్టినట్లు తెలిపారు. సమ్మె నోటీస్ ను సోమవారం గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మకు అందజేశారు. సిఐటియు ఆధ్వర్యంలో ఈనెల 12 న కార్మికులమంతా సమ్మె చేస్తున్నట్లు నోటీసులో వివరించారు. పారిశుద్ధ్య కార్మికుల జీవితాలతో చదరంగం ఆడుతున్నారని, బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని కార్మికులంతా కలిసికట్టుగా సమ్మెలో పాల్గొని ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకించాలని కోరారు. కార్మిక సంఘాలు పోరాడి తెచ్చిన చట్టాలను వ్యతిరేకించే విధంగా జరుగుతున్న సమ్మెకు ప్రతి ఒక్కరూ మద్దతు తెలిపాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, పారిశుద్ధ్య కార్మికులు బిక్షపతి, రవి, సకులవ్వ లతో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## ఆయా గ్రామాల్లో ఉపాధి పనులు ప్రారంభం

*ఇల్లంతకుంట, ప్రభాతవార్త*

మండలములోని తాళ్ళపెల్లి, సిరికొండ, ముస్కానిపేట గ్రామాలలో సోమవారం ఉపాధి హామీ పథకం పనులను ప్రారంభించారు. ఉపాధి హామీ పనుల వల్ల రోడ్ల అనుసంధానం జరగడానికి అవకాశం ఉందని సర్పంచులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు సింగిరెడ్డి రచన వెంకట్రామిరెడ్డి, గొడుగు విట్టల్, భాస్కర్ రెడ్డి, ఉప సర్పంచ్ రామస్వామి, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు



## మైదానంలో సంజయ్ జ్ఞాపకం..

### స్మారక కబడ్డీ పోటీలతో క్రీడాకారునికి ఘన నివాళి

*ప్రభాతవార్త కోనారావుపేట*

రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడాకారుడు సంజయ్ స్మారకార్థం నిర్వహించిన కబడ్డీ పోటీలు కోనరావుపేట మండల కేంద్రంలో ఉత్సాహంగా సాగాయి. సంజయ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన మిత్రులు ఈ స్మారక క్రీడా పోటీలను నిర్వహించగా, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మైదానాన్ని కిక్కిరిసేలా చేశారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్ యంగా నిర్వహించిన ఈ పోటీలకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన



జట్లు పోటాపోటీగా తలపడ్డాయి. ప్రతి మ్యాచ్‌లోనూ సంజయ్ క్రీడా ప్రతిభ, ఆయన కబడ్డీపై చూపిన అంకితభావం మైదానంలో ప్రతిబింబించింది. క్రీడల ద్వారా యువతకు సంజయ్ అందించిన ప్రేరణ చిరస్మరణీయమని నిర్వాహకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. సంజయ్ పేరు చిరకాలం నిలిచేలా ఇలాంటి స్మారక క్రీడా పోటీలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, క్రీడా ప్రముఖులు పాల్గొని సంజయ్‌కు ఘన నివాళులు అర్పించారు. ఇలాంటి క్రీడా కార్యక్రమాలు యువతను ఆరోగ్యకరమైన జీవన విధానానికి ప్రోత్సహించి, సుస్థిరమైన సమాజ నిర్మాణానికిదోహదపడతాయని వారు అభిప్రాయపడ్డారు తోటి స్నేహితులు సహకారంతో అనంతరం గెలుపొందిన జట్టులకు బహుమతులు ప్రధానం చేసిన నాయకులు యువకులు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువజన సంఘం అధ్యక్షులు శివతేజ రావు రాష్ట్ర బిజెపి నాయకులు గొట్టే రామచంద్రం మాజీ సింగిల్ విండో డైరెక్టర్ రమేష్ రెడ్డి వార్డు సభ్యులు జింక వెంకటి. చంద్రగిరి శ్రీనివాస్ నాయకులు మోత్కు మోహన్ యువకులు తదితరులు పాల్గొన్నారు

## విద్యా బోధనలో సాంకేతికతను జోడించాలి

*చందుర్తి ప్రభాతవార్త*

విద్యా బోధనలో సాంకేతికతను జోడించి బోధన మెరుగుపరచడానికి కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి దుబ్బెడ హన్మాండ్లు అన్నారు. చందుర్తి మండలం సనుగుల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించి, ఉపాధ్యాయుల పనితీరును పర్యవేక్షి ంచి తగు సూచనలు చేశారు. ఆయన వెంట సర్వ శిక్ష అభియాన్ సిబ్బంది హరీష్, కార్తీక్, ప్రధానోపాధ్యాయులు కట్కూరి ముఖేష్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ ఉన్నారు.

## పీఎం ఏజేఏవై పథకం కింద బోర్లు పంపుసెట్లకు దరఖాస్తుల ఆహ్వానం

*చందుర్తి ప్రభాత వార్త*

ప్రధానమంత్రి అనుసూచిత్ జాతి అభ్యుదయ యోజన పథకం (పిఎం ఏజేఏవై) కింద అర్హులైన ఎస్సీ సామాజిక వర్గాల నుండి బోర్లు, పంప్ సెట్ల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చందుర్తి మండల పరిషత్ అభివృద్ధి అధికారిని ఎల్, రాధ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు, ఆసక్తి కలిగిన వారు ఈనెల 10వ తేదీ లోపు చందుర్తి మండల పరిషత్ కార్యాలయంలో ద ం ఖా స ్తు ల ు చేసుకోవాలన్నారు, పథకానికి దరఖాస్తు చేసుకునే వారు కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, రైతు పట్టాదారు పాసుపుస్తకం, రెండున్నర ఎకరాలు తప్పకుండా కలిగి ఉండాలన్నారు, ఆధార్ కార్డు, పాన్ కార్డు, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం తదితర వాటితో మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 10వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు,



## పదో తరగతి విద్యార్థులకు అవగాహన

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పాఠశాల పూర్వ విద్యార్థి రిజర్వు ఎస్సై అల్లం రమేష్ పదవ తరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ లక్ష్యాన్ని ఎన్నుకొని వాటిని సాధించే కష్టపడి చదువుకోవాలన్నారు. క్రమశిక్షణ సంఘంలో ఎదగడానికి విద్యార్థి దశలోనే మంచి మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు, అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉంటూ ఉపాధ్యాయుల సూచనలు తూచా తప్పకుండా పాటిస్తూ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుని ఉత్తమ పౌరులుగా తీర్చేదిద్దుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జోష్న, ఉపాధ్యాయులు మోహన్ ప్రసాద్, శ్రీనివాస్, జయలక్ష్మి ్ర, కృష్ణమాచారి, సైఫాదీన్, భానుమూర్తి, నరేందర్, కిషన్, ప్రవీణ్, చంద్రశేఖర్, ఆండాళ్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల పోషణ విస్మరిస్తే జైలుకే

కోరుట్ల, ప్రభాతవార్త :



వృద్ధ తల్లి దండ్రులను నిరాదరిస్తున్న కొడుకులు, కోడళ్ళకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందంలు సోమవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. కోరుట్ల డివిజన్ కేంద్రం లోని సీనియర్ సిటిజెన్స్ కార్యాలయం లో డివిజన్ లోని కోరుట్ల, కథలాపూర్, మేడి పల్లి మండలాలకు చెందిన వృద్ధులు చేసిన ఫిర్యాదులపై వారి కొడుకు లను, కోడళ్ళను పిలిపించి వృద్ధ తల్లి దండ్రులను, అత్త మామలను పోషించకుండా వేధింపులకు, నిరాధరణ కు గురి చేస్తే వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్, ఆర్డీవో 6మాసాల జైలు శిక్ష తో పాటు తల్లి దండ్రుల నుంచి తీసుకున్న ఆస్తులను తిరిగి స్వాధీనం చేస్తారని నచ్చ జెప్పారు. జగిత్యాల డివిజన్ లో ఇద్దరికి పడ్డ శిక్ష లను వివరించారు. అనంతరం వారు ఒప్పంద పత్రాలు రాసిచ్చి తల్లి దండ్రులను వెంట తీసుకెళ్లారు. ఈ కౌన్సిలింగ్ లో సీనియర్ సిటిజెన్స్ కౌన్సిలింగ్ అధికారులు పి. హన్మంత్ రెడ్డి, ఎన్. లక్ష్మి ్ర నారాయణ, ఎం. డి. సైఫోద్దీన్, విశ్వనాతం, సాంబ మూర్తి లు పాల్గొన్నారు.

## సీఎం సభను విజయవంతం చేయాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమళ్ళ మనోహర్

గంగాధర,ప్రభాత వార్త :

గంగాధర మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా కార్యల యం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పురమల్ల మనోహర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది తెలంగాణలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా చొప్పదండి మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నందున మండలంలోని అన్ని గ్రామాల నుండి భారీగా ప్రజలను తరలించి సభను విజయవంతం చేయవలసిందిగా కోరడం జరిగింది ఇక్కడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## చదువుకో తెలంగాణ పోస్టర్‌ను ఆవిష్కరణ

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర,ప్రభాత వార్త:



ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ చేపట్టిన 'మిషన్ 10వ తరగతి' పోస్టర్‌ను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆవిష్కరించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన "మిషన్ 10వ తరగతి" కార్యక్రమం అభినందనీయమని తెలిపారు. చదువుతోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని,ప్రతిభా వంతులైన విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు గొప్ప ప్రోత్సాహమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం రూ.2.2 కోట్ల నగదు బహుమతులను విద్యార్థులకు అందజేయనున్నారు. మొట్ట మొదటి స్థానాన్ని పొందిన విద్యార్థికి రూ.5 లక్షలు,రెండవ స్థానానికి రూ.3 లక్షలు,ప్రతి జిల్లా టాపర్‌కు రూ.2 లక్షలు,119 అసెంబ్లీ ప్రతి నియోజకవర్గ టాపర్ కు రూ.1 లక్ష చొప్పున,అలాగే 612 మండలాలలో టాపర్లకు రూ.10 వేల చొప్పున నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో 2026 మార్చిలో జరిగే పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు.ప్రభుత్వంతో పాటు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి సంస్థలు విద్యారంగానికి తోడ్పడటం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ గంగాధర బ్రాంచ్ మేనేజర్ వేములవాడ అజయ్, ,సిబ్బంది పోరండ్ల భూపతి, డి ఓ మంత్రి మహేందర్,గోపాలరావు పేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యనారాయణ,కాంగ్రెస్ నాయకులు దోర్నాల శ్రీనివాస్ రెడ్డి,సువీన్ యాదవ్, ఆంజనేయులు,మారుతి తదితరులు పాల్గొన్నారు.



## గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

### బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 7గురు అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష ్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.




## రెండవ రోజు 3 నామినేషన్ల ఉపసంహరణ

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల మున్సిపాలిటీలోని 33 వార్డులకు మొత్తం 190 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, సోమవారం రోజున మూడు నామినేషన్లు ఉపసంహరించుకున్నారు.15వ వార్డు నుంచి 1 కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, 8వ, 18వ వార్డుల నుంచి ఇద్దరు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు తమ నామినేషన్లను అధికారికంగా ఉపసంహరించుకోగా, మొత్తం నేటి వరకు ఆరుగురు అభ్యర్థులు వారి నామినేషన్లు ఉపసంహరించుకోవడం జరిగిందని సహాయ ఎన్నికల అధికారి, కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ తెలిపారు.

## ఘనంగా శ్రీ బోళా శంకర స్వామి జాతర మహోత్సవం ఘనంగా నిర్వహణ

భీమారం, ప్రభాతవార్త :



భీమారం మండలంలోని లింగంపేట గ్రామంలో సోమవారం శ్రీ బోళా శంకర స్వామి జాతర మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, మధ్యాహ్నం అన్నప్రసాద కార్యక్రమాన్ని భక్తులకు ఏర్పాటు చేశారు. ఈ జాతర మహోత్సవానికి లింగంపేట గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు నరేష్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, ఆలయ కమిటీ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమద్భగవద్గీత పారాయణ కార్యక్రమం

భీమారం, ప్రభాతవార్త :



భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలో ప్రతి ఆదివారం శ్రీమద్భగవద్గీత పారాయణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. శ్రీ విశోక తీర్థ స్వామి వారిచే నిర్వహించబడుతున్న ఈ కార్యక్రమం శ్రీ మాత సేవ సమితి – భావాణి మాత ఆధ్వర్యంలో దుర్గమాత ఆలయంలో జరుగుతుంది.ఈ సందర్భంగా భవాణిమాత మాట్లాడుతూ గ్రామంలోని చిన్నారులకు భగవద్గీతపై అవగాహన కల్పించి, బాల్యంలోనే నైతిక విలువలు, ధర్మబోధన అలవర్చాలనే లక్ష ్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. భగవద్గీతలోని ఉపదేశాలు జీవితాన్ని సక్రమ మార్గంలో నడిపించే దిక్సూచిలాంటివని, ప్రతి ఆదివారం జరుగుతున్న ఈ పారాయణ కార్యక్రమానికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొంటున్నారన్నారు. చిన్నపిల్లలు ఆసక్తితో కార్యక్రమంలో పాల్గొని ఆధ్యాత్మిక అంశాలపై అవగాహన పొందుతున్నారని, ఈ తరహా ధార్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, సత్సంస్కారాలు, ఐక్యతను పెంపొందించేందుకు దోహదపడతాయన్నారు.

# ఎన్నికల రోజున ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకం

## ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఖర్టాడే కాళీచరణ్ సుదామా రావు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్ కె ఎన్ ఆర్ డిగ్రీ కళాశాలలో సోమవారం ప్రిసైడింగ్ అధికారులకు మరియు అదనపు ప్రిసైడింగ్ అధికారులకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని ఎన్నికల జనరల్ అబ్జుర్వర్ ఖర్టాడే కాళీచరణ్ సుదామా రావు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్ తో కలిసి శిక్షణ తరగతులను పరిశీలించి పలు అంశాల మీద ప్రిసైడింగ్ అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎన్నికల జనరల్ అబ్జుర్వర్ ఖర్టాడే కాళీచరణ్ సుదామా రావు మాట్లాడుతూరెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల విధులు చాలా కీలకమైనదని, ప్రతీ అంశం పైన క్షుణ్ణం గా అవగాహన కల్పించుకొని విధులను నిర్వర్తించాలన్నారు. ఎన్నికల ముందు రోజు ఎన్నికల సామాగ్రి సేకరించడం, పూర్తి



సామాగ్రి ఉందో లేదో ఎలా సరిచూసుకోవడం, ఓటర్ లిస్ట్, బ్యాలెట్ పేపర్స్ చెక్ చేసుకోవడం, బ్యాలెట్ బాక్స్ ఎలా సీల్ చేయాలి, ఛాలెంజ్ ఓటు, టెండర్ ఓటు, బ్యాలెట్ పేపర్స్ ఇవ్వడం, పి ఓ డైరీ నింపడం, అన్ని ఫార్మ్లు ఎలా నింపాలి, ఏజెంట్స్ సిగ్నేచర్ ఎక్కడ తీసుకోవాలి, పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బ్యాక్ సీలింగ్, ఓట్స్ కౌంటింగ్, తదితర అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు వారికి ఏర్పాటు చేసిన చోటనే బస చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియను పూర్తిస్థాయిలో నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలనే బాధ్యత పీఓలకు ఉందని జిల్లా అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఖపోలింగ్ డేఖ రోజు అనుసరించాల్సిన విధివిధానాలు, పోలింగ్ స్టేషన్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌కు సంబంధించిన అంశాలపై స్పష్టమైన సూచనలు చేశారు. పోలింగ్ ఆఫీసర్లు ఎలక్షన్ డ్యూటీ అత్యంత బాధ్యతతో నిర్వహించాలని, ప్రతి పీఓ తమ పాత్రను సమర్థంగా నిర్వర్తించాలని సూచించారు. ప్రతి పివో తమ ఏ పివోలతో సమన్వయం చేసుకొని ఎన్నికల ప్రక్రియల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ శిక్షణలో టివోటిలు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా పివోల విధులు, బాధ్యతలు ఎన్నికల్లో తీసుకోవల్సిన జాగ్రతలపై పూర్తి స్థాయిలో వివరించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్డీవోలు మధు సూదన్, శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి, నోడల్ అధికారులు రాము, రవికుమార్, కళాశాల ప్రిన్సిపాల్ అశోక్, మున్సిపల్ కమిషనర్ లు, టి వో టి లు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## అదనపు ఎస్పీ కి ఎస్పీగా పదోన్నతి

### శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి ఐపీఎస్ ఎస్పీగా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పి అశోక్ కుమార్ చేతుల మీదుగా పిప్పింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ శేషాద్రిని రెడ్డి భుజాలపై స్టార్ చిహ్నాన్ని అలంకరించి అభినందిస్తూ, ఎస్పీగా పదోన్నతి పొందిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. కూకట్ పల్లి కుత్బుల్లాపూర్ ట్రాఫిక్ డీసీపీగా బదిలీ అయిన సందర్భంగా ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందిచాలని సూచించారు.

## అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా నక్క సతీష్ ఏకగ్రీవ ఎన్నిక

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నూతన అధ్యక్షునిగా నక్క సతీష్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామ యువత సమక్షంలో జరిగిన ఈ ఎన్నికలో ఇతర బాధ్యులను కూడా ఏకగ్రీవంగా ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా నక్క వినోద్, ప్రధాన కార్యదర్శిగా ఈదుల గంగారాం సహాయ కార్యదర్శిగా నీలం చంద్రశేఖర్ కోశాధికారిగా దొనకొండ అశోక్, ఆర్గనైజె కార్యదర్శిగా బొమ్మెన వంశీ, వీరితో పాటు మరో 20 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు నక్క సతీష్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు, గ్రామంలోని యువత ఐక్యతకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సభ్యులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సంఘ సభ్యులు ఈదుల రాములు, నలవాల గంగారం, నలవాల రాజన్న, గంగాధర మురళి, బెక్కం లక్ష్మణ్, నీల లక్ష్మణ్, నీలం నర్సయ్య, కొత్తూరు తిరుపతి, కొత్తూరు గంగాధర్, నీలం గంగపోసం, పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం అంబర్‌పేట, తాటిపెల్లి గ్రామాల్లో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. జగిత్యాల అర్బన్ మండలం అంబర్‌పేట గ్రామంలో నిర్వహించిన స్వామివారి రథోత్సవంలో జిల్లా తొలి జడ్పీ చైర్‌పర్సన్!!దావ వసంత సురేష్!!పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె స్వామి వారి రథాన్ని లాగి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం, జగిత్యాల రూరల్ మండలం తాటిపెల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్న వసంత సురేష్, ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. స్వామి వారి కృపాకటాక్షాలు జిల్లా ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆమె ఈ సందర్భంగా ఆకాంక్షి ంచారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో జగిత్యాల రూరల్ అర్బన్ మండలాల అధ్యక్షులు ఆనందరావు, తుమ్మ గంగాధర్, సర్పంచ్‌లు గంగాధర్, గంగారెడ్డి పాల్గొనగా, నాయకులు శంకర్, గంగారెడ్డి, వెంకటేష్ అంజన్న గంగారెడ్డి మహేష్ , శ్రీనివాస్, అభి, అక్షయ్, రాజన్న , కిరణ్ పెద్ద ఎత్తున మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా వాడకాన్ని తగ్గించాలి

### సైబర్ మోసాలు జరుగుతే వెంటనే ఫిర్యాదు చేయాలి

### చదువుపై ఎక్కవ దృష్టి పెట్టాలిఎస్సై కృష్ణ గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రతి విద్యార్థి సోషల్ మీడియా వాడకాన్ని తగ్గించి చదువుపై దృష్టి పెట్టాలని ఎస్సై కృష్ణ గౌడ్ పేర్కొన్నారు, జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తి జగిత్యాల లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం సైబర్ క్రైమ్ లపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది స్థానిక ఎస్సై కృష్ణ గౌడ్ విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ నేటి సమాజంలో సెల్ ఫోను ప్రతి ఒక్కరికి ఆవశ్యకమైన వస్తువుగా ఎదిగిపోయిందని కానీ దానివల్ల కొన్ని అపాయాలు కూడా పొంచి ఉన్నాయని పేర్కొనడం జరిగింది. వాట్సాప్ డీపీ లను మార్ఫింగ్ చేయడం ద్వారా అమాయకమైన యువతులను బ్లాక్ మెయిల్ చేస్తూ, నిరుద్యోగులకు నిరుద్యోగులకు ఉద్యోగం యొక్క ప్రలోభం, బిజినెస్ పేర్లతో మోసాలు, ఫేస్బుక్ పరిచయాలు, డిజిటల్ అరెస్ట్ పేరుతో లక్షల రూపాయలు దోచుకోవడం లాంటి ఎన్నో సైబర్ క్రైమ్ లు ప్రతినిత్యం సర్వసాధారణమైపోయాయని, దీనిపట్ల ప్రజలు మరియు విద్యార్థులు ఖచ్చితమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. సాధ్యమైనంతవరకు సోషల్ మీడియా వాడకాన్ని తగ్గించాలని, కేవలం విజ్ఞాన సంబంధిత విషయాలకొరకై సెల్ ఫోన్ ఉపయోగించడం మంచిదని విద్యార్థులకు బోధించారు. ఎప్పుడైనా ఏదైనా సైబర్ క్రైమ్ జరిగితే సైబర్ సెక్యూరిటీ డిపార్ట్మెంట్ దృష్టికి తీసుకురావాలని, 1930 కీ డయల్ చేయడం ద్వారా సమయానికి సహాయం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ ప్రమోద్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సుజాత, డాక్టర్ ఎన్ సంగీతా రాణి ,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రయ్య, డాక్టర్ ఎన్ వాసవి, నీరజ, మల్లికార్జున్ ,సత్యం తదితర అధ్యాపకులు పాల్గొన్నారు




## సైకత శిల్ప ప్రతిష్టారాధనకు ఆహ్వానం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



కలియుగ వెంకటేశ్వర స్వామి 20 అడుగుల సైకత ఇసుక శిల్ప ప్రతిష్టారాధన కార్యక్రమానికి రావాల్సిందిగా మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ని నిర్వాహకులు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈనెల 5 నుండి మార్చి 5 వరకు జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎగ్జిభిషన్ గ్రౌండ్ లో నెలకొల్పే సైకత ఇసుక శిల్ప ఆరాధన కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు వేముల ఉమారాణి తెలిపారు. సోమవారం జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో కార్యక్రమ ప్రధాన ఆర్గనైజర్ వేముల ఉమారాణి మాజీ మంత్రి జీవన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి 3డి సైకత ఇసుక శిల్ప ప్రతిష్టారాధన కార్యక్రమానికి రావాలని ఆహ్వానం పత్రికను అందజేశారు. కాంగ్రెస్ నాయకులు కొత్త మోహన్, కళ్ళేపెల్లి దుర్గయ్య, వరప్రసాద్, వెంకట్ రెడ్డి తదితరులున్నారు.

## మొదటిరోజు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రశాంతం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో సోమవారం నుండి 17 (జనరల్ మరియు ఒకేషనల్) పరీక్ష కేంద్రాల్లో జరుగుతున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షల్లో భాగంగా సోమవారం జరిగిన పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ ప్రాక్టికల్ పరీక్షలలో ఉదయం 1409 మంది విద్యార్థులకు గాను 1312 మంది విద్యార్థులు హాజరైనారు ఇందులో జనరల్ విభాగంలో 808 మంది విద్యార్థులకు గాను 780 మంది విద్యార్థులు అదేవిధంగా ఒకేషనల్ విభాగంలో 601 మంది విద్యార్థులకు గాను 532 మంది విద్యార్థులు హాజరైనారు మరియు మధ్యాహ్న సమయంలో మొత్తం 1119 మంది విద్యార్థులకు 1070 మంది విద్యార్థులు హాజరైనారు. ఇందులో జనరల్ విభాగంలో 603 మంది విద్యార్థులకు గాను 600 మంది అదేవిధంగా ఒకేషనల్ విభాగంలో 516 మంది విద్యార్థులకు గాను 470 మంది విద్యార్థులు హాజరైనారు. ఇదేవిధంగా ప్రతిరోజు ఎలాంటి వాంతరాలు లేకుండా పరీక్షలు నిర్వహించాలని సంబంధిత పరీక్ష సెంటర్ల సూపరింటెండెంట్ లకు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బి.నారాయణ గారు ఆదేశించడమైనది.

# సిరిసిల్ల వార్త

## నిత్యం సాధన చేయాలి.. విజయం సాధించాలి




సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: పదో తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు అన్ని సబ్జెక్టులపై నిత్యం సాధన చేయాలని, విజయం సాధించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షి ఒచారు. ఎస్సీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో ఎస్సీ సంక్షేమ శాఖ హాస్టళ్లలోని పదో తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలకు ప్రేరణ, అవగాహన తరగతుల కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని సుందరయ్యనగర్ లోని ఎస్సీ సంక్షేమ హాస్టల్ లో సోమవారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి కీలకమని స్పష్టం చేశారు. ఇప్పుడు వచ్చిన మార్కులు భవిష్యత్తు చదువులకు ఎంతో ఉపయోగపడుతాయని వివరించారు. మూడు విషయాలపై విద్యార్థులు దృష్టి సారించాలని సూచించారు. అన్ని పరీక్షలకు సంబంధించిన టైమ్ టేబుల్ సిద్ధం చేసుకోవాలని, ఏ రోజు ఏ సబ్జెక్ట్ చదవాలో ముందే రాసుకోవాలని, దానికి అనుగుణంగా అన్ని సబ్జెక్టులు చదవడం, రాయడం పూర్తి చేయాలని తెలిపారు. గత ప్రశ్నాపత్రాలు కూడా సాధన చేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, తహసీల్దార్ మహేష్ కుమార్, ఏఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి ృ, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో జాతర వేడుకలు విజయవంతం చేయాలి



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

మహా శివరాత్రి జాతరకు పకడ్బందీ ప్రణాళిక ప్రకారం ఆయా శాఖల అధికారులు వసతులు కల్పించాలని జాతర కమిటీ చైర్ పర్సన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మహా శివరాత్రి జాతర సందర్భంగా అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించగా, జాతర కమిటీ చైర్ పర్సన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బీ గితే హాజరయ్యారు.ఈ సందర్భంగా జాతర కమిటీ చైర్ పర్సన్,ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ నుంచి !!ఆలయం దాకా, వేములవాడ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే రోడ్లలో మరమ్మత్తులు,!!నిర్మాణాలు, హెలిప్యాడ్ వద్ద, ఇతర చోట్ల బారికేడింగ్ పక్కా ప్రణాళిక పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా బస్ లు సిద్ధం చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. ఈ ఏడాది 600 బస్సులు ఏర్పాటు చేస్తామని, ఇంకా భక్తుల రద్దీకి అనుగుణంగా వాహనాలు అందుబాటులో పెడుతామని ఆర్టీసీ ఆర్ఎం తెలిపారు. జడ్పీ డిప్యూటీ సీఈఓ, వేములవాడ మున్సిపల్ కమిషనర్,!!జిల్లా పంచాయతీ అధికారి సంయుక్తంగా పార్కింగ్ స్థలాలు, క్యూ లైన్లు, ఆలయ పరిసరాలు మూడు షిఫ్టులో సిబ్బంది ఉండేలా చూడాలని ఆదేశించారు. జాతరకు ముందు నుంచి మూడు రోజుల వరకు పారిశుధ్య సేవలు అందించాలని సూచించారు. జిల్లా!! సంక్షేమ శాఖ అధికారి ఆద్వర్యంలో బస్సు స్టాండ్, పార్కింగ్ స్థలాలు, ఇతర చోట్ల పూర్తి వివరాలతో హెల్ప్ డెస్క్ లు సిబ్బంది అందుబాటులో పెట్టాలని, ప్రతి చోట అన్ని వివరాలతో కూడిన సైన్ బోర్డులు పెట్టించాలని తెలిపారు. ఆలయంలోని క్యూలైన్ ,బస్సు స్టాండ్లలో పార్కింగ్ స్థలాలో !!తాగు నీటి సౌకర్యం కల్పించాలని మిషన్ భగీరథ, ఆలయ అధికారులను ఆదేశించారు. సెస్ అధికారులు భీమేశ్వర ఆలయం, బద్ది పోచమ్మ ఆలయం, ఇతర చోట్ల 24 గంటల పాటు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు కూడా చేసుకోవాలని అధికారులుకు సూచించారు. వైద్య ఆరోగ్య శాఖా ఆద్వర్యంలో వైద్యులు , సిబ్బంది, అంబులెన్స్ లతో సిద్దంగా ఉండాలని, జీజీహెచ్ వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా, అందుబాటులో ఉండాలని ఆదేశించారువేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామివారికి ఏకాంత సేవలు, పూజలు కొనసాగుతాయని ఆలయ అర్చకుడు చంద్రగిరి శరత్ తెలిపారు.ఈ సమావేశంలో ఏఎస్పీ రుత్విక్ సాయి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆలయ ఈఓ రమాదేవి,!!ఆర్డీఓలు రాధాబాయి,!!వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.
.

## గంభీరావుపేట సెస్ డైరెక్టర్ కు హైకోర్టులో ఊరట

గంభీరావుపేట, ప్రభాతవార్త



:గంభీరావుపేట సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావుకు హైకోర్టులో ఊరట లభించింది. నారాయణ రావు ఎన్నిక చెల్లదు అంటూ వరంగల్ కో ఆపరేటివ్ ట్రిబ్యునల్ జారీచేసిన ఉత్తర్వులను రాష్ట్ర హైకోర్టు సస్పెన్షన్ చేస్తూ శనివారము మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయగా, కోర్టు ఉత్తర్వులు నారాయణరావు సోమవారము వెల్లడించారు. 2022 డిసెంబర్ లో జరిగిన సెస్ ఎన్నికలలో గంభీరావుపేట సెస్ డైరెక్టర్ గా గౌరనేని నారాయణరావు గెలుపొందారు. అతని ఎన్నికను సవాల్ చేస్తూ మాజీ సెస్ డైరెక్టర్ కొక్కు దేవేందర్ యాదవ్ వరంగల్ లోని సహకార శాఖ ట్రిబ్యునల్ కోర్టును ఆశ్రయించారు. అక్కడ జరిగిన కేసు విచారణ అనంతరం సెస్ డైరెక్టర్ ఎన్నిక చెల్లదంటూ ఇటీవల ఉత్తర్వులు జారీ చేయగా, కోర్టు ఉత్తర్వులు సవాల్ చేస్తూ సెస్ డైరెక్టర్ హైకోర్టును ఆశ్రయించారు. ట్రిబ్యునల్ చేసిన తప్పులు ట్రిబ్యునల్ తీర్పు ఇవ్వడానికి సరైన ఆధారాలు లేవని, కేవలం అనుమానాలకు ఆధారంగా ఎన్నిక రద్దు చేయడం సరైంది కాదని, బ్యాలెట్ బాక్స్ లు సీల్ చేయలేదని, లెక్కింపులో అక్రమాలు జరిగాయని ఏ డాక్యుమెంటరీ ఆధారాలు చూపలేదని హైకోర్టు సస్పెన్షన్ ఉత్తర్వు లో పేర్కొంది. ట్రిబ్యునల్ ముందు ఉన్న ఆధారాలు పిటిషనర్ తరఫున ఎన్నికల నోటిఫికేషన్, ఫలితాల షీట్ ఇవి అక్రమాలను నిరూపించడానికి సరిపోవని కోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది.

## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త




ఈ నెల12 న జరిగే దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలనీ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు పిలుపునిచ్చారు. మండలములోని పొత్తూరు గ్రామములో సోమవారం అయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బ్రిటిష్ వారితో సైతం కొట్లాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను మార్చి 4 కోడ్ లుగా విభజించి కార్పొరేట్ లకు వంత పాడుతున్నదని విమర్శించారు.దేశవ్యాప్త సర్వత్రిక సమ్మెలో కార్మికులు,రైతులు, ఉద్యోగులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలోపొత్తూరు గ్రామ ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

## కోతుల బెడదకు సర్పంచ్ చెక్

గంభీరావుపేట, ప్రభాతవార్త:

జనసంచార మధ్యన స్వైర విహారం చేస్తున్న కోతుల బెడదకు సర్పంచ్ చెక్ పెట్టారు. గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామంలో కోతుల బెడద నివారించడానికి గ్రామ సర్పంచ్ మద్దుల రాజిరెడ్డి సోమవారము చింపాంజీ వేషం వేసి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పంచాయతీ ఎన్నికల సమయంలో గ్రామంలో కోతుల బెడద తీవ్రంగా ఉందని వాటిని నివారించాలని ప్రచార సమయంలో గ్రామస్తులు మొరపెట్టుకున్నారు. కోతులను నివారించడానికి సర్పంచే చింపాంజీ వేషం వేసి గ్రామంలో కలియతిరిగి కోతులను తరిమే ప్రయత్నం చేశారు. సర్పంచే చింపాంజీ వేషం వేసి తిరగడం స్థానిక గ్రామస్తులు ఆసక్తిగా గమనించారు.



## యాదవుల మనోభావాలను దెబ్బతీస్తే సహించేది లేదు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

యాదవుల మనోభావాలను దెబ్బతీస్తే సహించేది లేదని అఖిలభారత యాదవ మహాసభ గంభీరావుపేట మండల అధ్యక్షుడు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలో ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మకు గొర్రె తలకాయ పెట్టి బిఆర్ఎస్ నాయకులు దహనం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. దిష్టిబొమ్మకు గొర్రె తలకాయను పెట్టి యాదవుల ఆత్మాభిమానం దెబ్బతీసే విధంగా అవమానపరిచారని యాదవ జాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎవరైనా యాదవుల జోలికి వస్తే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు

## సమస్యల పరిష్కారానికి కృషి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



ఇల్లంతకుంట గ్రామ 8,9,10వార్డుల్లో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని సర్పంచ్ రాజు పేర్కొన్నారు.సోమవారం వార్డుల్లో పర్యటించి డ్రైనేజి,మంచి నీరు, ప్లాస్టిక్,తడి చెత్త పొడి చెత్త లాంటి సమస్యలను గుర్తించారు.ఆరోగ్యానికి వార్డు సభ్యులు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అనంతరం ఫీడర్ కెనాల్ పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మూగు నాగారజు శర్మ,వార్డు సభ్యులు రాకం సుమన్, అంతటి శ్రీకాంత్ గౌడ్, మామిడి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్,నాయకులు కొట్టె వెంకన్న,దయ్యాల రామక్రిష్ణ,గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా లో పోలీస్ యాక్ట్ అమలు

సిరిసిల్ల అర్బన్, ప్రభాతవార్త :



రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో మున్సిపల్ ఎన్నికల దృశ్య శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861ప్రకారం నెల రోజుల ఫిబ్రవరి 1వ తేది నుండి 28 వరకు పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తా రోకోలు నిరసనలు,ర్యాలిలు,పబ్లిక్ మీటింగ్ లు సభలు సమావేశాలు నిర్వహించరదాని, తెలిపారు, నిబంధనలకు విరుద్దిదంగా డి.జే వినియోగించారాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు..

## లక్ష 30 వేల నగదు సీజ్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటుచేసిన ఎస్ ఎస్ టి చెక్‌పోస్ట్ లో వాహన తనిఖీలు నేపథ్యంలో సోమవారం కె ఎ 40 ఎన్ 4315 నంబర్ కారును పోలీస్ బృందం తనిఖీ చేయగా 1 లక్ష 30 వేల నగదును సీజ్ చేశారు. కర్ణాటక రాష్ట్రం జయప్పనల్లి గ్రామం చెందిన మోహిత్ కుమార్ అనుమానాస్పదమైన నగదు రూ ఒక లక్ష ముప్పై వేలు తీసుకెళ్తున్నట్లు గుర్తించబడినది. ఇతను జగిత్యాల జిల్లా పోరండ్ల గ్రామానికి వెళుతున్నట్లు తెలిపారు. నగదు మొత్తాన్ని ఎన్నికల నిబంధనలు, చట్టపరమైన విధానాల ప్రకారం, ఎస్ ఎస్ టి బృంద ఇన్‌చార్జ్ శ్రీకాంత్ పంచనామా చేశారు . ఆ నగదు యొక్క మూలం ఉపయోగ ఉద్దేశ్యం తెలుసుకునేందుకు తదుపరి విచారణ దర్యాప్తు కొనసాగుతుందని అని టౌన్ ఇన్స్పెక్టర్ కృష్ణ తెలిపారు



# బల్దియా సమరంలో బలవంతపు రాజకీయం!

**రామగుండంలో ప్రజాస్వామ్యం అపహాస్యం**

**భాజపా అభ్యర్థిపై కిడ్నాప్, బెదిరింపుల పర్వం**

**ఒకటో డివిజన్‌లో గన్‌జాయి కేసుల భయం**

**గూండాగిరితో ఏకగ్రీవంపై సర్వత్రా విమర్శలు**


**రాష్ట్ర ఎన్నికల సంఘం, డీజీపీకి చేరిన ఫిర్యాదు**

**విచారణకు విపక్షాల డిమాండ్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సంగ్రామం ప్రశాంతంగా సాగాల్సిన చోట.. బెదిరింపులు, కిడ్నాపులు, అక్రమ కేసుల హెచ్చరికలతో ఉద్రిక్తత నెలకొంది. ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైన నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం ప్రజాస్వామ్యబద్ధంగా సాగాల్సింది పోయి, అధికార దర్పం..ప్రదర్శించే వేదికగా మారింది. ఒకటో డివిజన్ నుంచి పోటీకి సిద్ధమైన భారతీయ జనతా పార్టీ అభ్యర్థిని రీమా బిశ్వాస్‌ను బలవంతంగా బరి నుంచి తప్పించారనే వార్త ఇప్పుడు పారిశ్రామిక ప్రాంతంలో పెను సంచలనంగా మారింది. రాజకీయ ప్రత్యర్థులు పోలీసులను అడ్డం పెట్టుకుని సాగించిన ఈ ..ఆపరేషన్ విత్ డ్రా..ఇప్పుడు రాష్ట్ర స్థాయి అధికారుల దృష్టికి చేరింది.ఏమిటా వివాదం? ఎలా మొదలైంది? రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లోని ఒకటో డివిజన్ ఎన్టీపీసీ పరిధిలోని ఇందిరమ్మ క్యాంప్ ప్రాంతం. ఇక్కడ భాజపా తరఫున రీమా బిశ్వాస్ బలమైన అభ్యర్థిగా నామినేషన్ వేశారు. ఆమెకు స్థానికంగా ఉన్న ఆదరణ చూసి భయపడిన ప్రత్యర్థి పార్టీ నాయకులు, ఆమెను ఎలాగైనా బరి నుంచి తప్పించాలని పక్కా వ్యూహం రచించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. సోమవారం నామినేషన్ల ఉపసంహరణకు గడువు ముగియనున్న తరుణంలో, ఆదివారం రాత్రి నుంచే నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. పోలీసుల పేరుతో గంజాయి హెచ్చరికలు బాధితురాలు రీమా బిశ్వాస్ కథనం ప్రకారం.. తన భర్త పంకజ్‌కుమార్ బిశ్వాస్‌ను ఓ కాంట్రాక్టర్ ద్వారా పోలీసులు పిలిపించారు. అక్కడ పోలీసు అధికారులు ప్రజాస్వామ్య విలువలని విస్మరించి, ప్రత్యర్థి పార్టీకి ఏజెంట్లలా వ్యవహరించారనే విమర్శలు వినిపిస్తున్నాయి. నామినేషన్ వెనక్కి తీసుకోకపోతే నీపై గంజాయి కేసులు పెడతాం.. జీవితాంతం జైల్లో మగ్గాల్సి వస్తుంది.. అంటూ తీవ్రస్థాయిలో బెదిరించినట్లు ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఒక సామాన్య మధ్యతరగతి కుటుంబాన్ని గంజాయి వంటి తీవ్రమైన కేసులతో భయపెట్టడం ద్వారా వారి నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేశారని స్థానికులు మండిపడుతున్నారు. పిల్లల ప్రాణాలకూ ముప్పు.. కేవలం కేసుల బెదిరింపులతో ఆగని ప్రత్యర్థులు, మరో అడుగు ముందుకేసి ప్రాణహాని తలపెట్టేలా వ్యవహరించారు. ఒకటో వార్డు కాంగ్రెస్ అభ్యర్థి అనుచరులు బాధితురాలి భర్త విధులకు వెళ్లి వచ్చే సమయంలో మార్గమధ్యంలో అడ్డగించి, నువ్వు వెనక్కి తగ్గకపోతే నీ చిన్న కుమారుడికి ఏమవుతుందో మేం చెప్పలేం..అని హెచ్చరించినట్లు సమాచారం. ఒక రాజకీయ పోటీని వ్యక్తిగత కక్షగా మార్చి, చిన్న పిల్లల ప్రాణాలను పణంగా పెట్టడం రాజకీయాల్లో అత్యంత దిగజారుడు తనమని మేధావులు అభిప్రాయపడుతున్నారు. కిడ్నాప్ చేసి.. బలవంతంగా సంతకాలు! నామినేషన్ ఉపసంహరణ గడువు ముగుస్తున్న తరుణంలో, రీమా బిశ్వాస్‌ను ప్రత్యర్థి వర్గాలు కిడ్నాప్ చేసినంత పని చేశారని సమాచారం. ఆమెను ఒక రహస్య ప్రదేశానికి తరలించి, అక్కడ బలవంతంగా ఒక వీడియో ప్రకటన రికార్డు చేయించారు. నేను స్వచ్ఛందంగానే తప్పుకుంటున్నాను.. అని చెప్పాలని ఒత్తిడి తెచ్చి, ఆ తర్వాత రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి నేరుగా తీసుకెళ్లి పలు పత్రాలపై సంతకాలు చేయించుకున్నారు. ఈ క్రమంలో ఆమెకు తన పార్టీ నాయకులను కలిసే అవకాశం కూడా ఇవ్వలేదు. ఆమె మొబైల్ ఫోన్ లాక్కొని, బయటి ప్రపంచంతో సంబంధాలు తెంచేసి ఈ తతంగాన్ని ముగించారని భాజపా నాయకులు ఆరోపిస్తున్నారు.రాష్ట్ర ఎన్నికల సంఘం గడప తొక్కిన బాధితురాలుఈ అన్యాయాన్ని సహించలేక, బాధితురాలు రీమా బిశ్వాస్ భాజపా అగ్ర నాయకత్వంతో కలిసి రాష్ట్ర ఎన్నికల


COPY TO

కమిషన్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కి ఫిర్యాదు చేశారు. తనకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ, తన సంతకాలను ఫోర్జరీ చేశారని లేదా బలవంతంగా తీసుకున్నారని, తన నామినేషన్ ఉపసంహరణను రద్దు చేసి తనకు పోటీ చేసే అవకాశం కల్పించాలని కోరారు. తన కుటుంబానికి రక్షణ కల్పించాలని పోలీసు బాస్ ను వేడుకున్నారు. రాజకీయంగా భగ్గుమంటున్న వివాదం ఈ ఘటనతో రామగుండం రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. భాజపా శ్రేణులు గోదావరిఖనిలో నిరసనలకు దిగాయి.భాజపా వాదఅధికార బలంతో కాంగ్రెస్ అభ్యర్థులు బరిలో ఎవరూ ఉండకూడదనే అహంకారంతో వ్యవహరిస్తున్నారని, ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని వారు వాదిస్తున్నారు. కాంగ్రెస్ ఖండఈ ఆరోపణల్లో నిజం లేదని, అభ్యర్థి స్వచ్ఛందంగానే తప్పుకున్నారని, తమపై వస్తున్నవన్నీ రాజకీయ ప్రేరేపిత ఆరోపణలేనని కాంగ్రెస్ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. పరిశీలనలో రిటర్నింగ్ అధికారి పా? ఒక అభ్యర్థి కళ్ళలో భయం కనిపిస్తున్నా, చుట్టూ ప్రత్యర్థి పార్టీ వారు ఉన్నా.. రిటర్నింగ్ అధికారి ఎలా ఉపసంహరణను ఆమోదించారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎన్నికల నియమావళి ప్రకారం అభ్యర్థిని విడిగా ప్రశ్నించి, ఎటువంటి ఒత్తిడి లేదని నిర్ధారించుకోవాలి. కానీ ఇక్కడ ఆ ప్రక్రియ సక్రమంగా జరగలేదని బాధితురాలు ఆరోపిస్తున్నారు.ప్రజల్లో చర్చ.. పారదర్శకత ఎక్క? రామగుండం కార్పొరేషన్ ఎన్నికలు మొదటి నుంచీ వివాదాలకు నిలయంగా మారుతున్నాయి. ఇప్పటికే పలు డివిజన్లలో అభ్యర్థులను ప్రలోభపెట్టడం, బెదిరించడం వంటి వార్తలు వస్తున్నాయి. ఒకటో డివిజన్ ఘటనతో ఎన్నికల పారదర్శకతపై ఓటర్లలో ఆందోళనలు మొదలయ్యాయి. కిడ్నాప్ సంస్కృతి, గంజాయి కేసుల బెదిరింపులు ప్రజాస్వామ్య వ్యవస్థకు గొడ్డలిపెట్టుగా మారాయి.తదుపరి చర్యలు ఏమిటి? రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ ఫిర్యాదుపై తీవ్రంగా స్పందిస్తే, ఒకటో డివిజన్ ఎన్నికల ప్రక్రియపై స్టే ఇచ్చే అవకాశం ఉంది. సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన అధికారులపై మరియు నాయకులపై చర్యలు తీసుకోవాలని పౌర సమాజం డిమాండ్ చేస్తోంది. ఎన్నికల వేళ శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులే వివాదాల్లో చిక్కుకోవడం జిల్లా యంత్రాంగానికి ఇబ్బందికరంగా మారింది. రామగుండం బల్దియా సమరంలో చోటుచేసుకున్న ఈ ఖిబలవంతపుఖి ఏకగ్రీవాల పర్వం ఎటు దారితీస్తుందో చూడాలి. నిజానిజాలు విచారణలో తేలితే తప్ప ఎన్నికల విశ్వసనీయత నిలబడదు.

# జంపింగ్ జపాంగ్

**పార్టీలు మారుతున్న నాయకులు**

**అయోమయంలో కార్యకర్తలు**

**కొత్త నాయకుల హంగామా పాత**

**వారికి పంగనామం**

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:**

మున్సిపల్ కార్పొరేషన్ నామినేషన్ ప్రక్రియ ముగియడంతో కథ సుఖాంతం అనుకున్న పార్టీల అధినాయకత్వానికి బీఫాంల గొడవ కంట్లో నలుసులా తయారయ్యిందనే చెప్పుకోవచ్చు. పార్టీ టిక్కెట్టు ఆశించి నామినేషన్లు వేసిన ఆశావహులు తమకు కాకుండా వేరే వారికి టిక్కెట్ కేటాయిస్తుండడంతో పార్టీలు మారుతున్నట్లు సమాచారం..బీఫాం కేటాయించే షరతు మీద ఆశావహులు పార్టీలు మారుతుండడంతో కొత్త, పాతల కలయికతో క్యాడర్ లో అయోమయం నెలకొంటున్న పరిస్థితులు కనబడుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.నమ్మకం పెట్టుకుంటే ద్రోహం చేశారని కొందరు, నన్ను కాదని వేరే వారికి టిక్కెట్ ఇచ్చారని మరొకరు, ఇలా దాదాపు అన్ని పార్టీల్లో అటు, ఇటు పార్టీలు మారుతున్న జంపింగ్ జపాంగ్ నాయకులపై ప్రత్యేక కథనం. పార్టీలు మారుస్తున్న నాయకులు: అందరికంటే ఎక్కువగా జంపింగ్ జపాంగ్ నాయకుల వల్ల నష్టపోతున్న పార్టీ ఏదైనా ఉందంటే అది ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ అనే చర్చ నగరంలో కొనసాగుతుంది..గత సాధారణ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోవడంతో క్రమక్రమంగా ప్రభావం కోల్పోతున్నదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.అధికార మార్పిడి జరిగిన నాటి నుండి నాయకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పార్టీలలోకి వెళ్ళడం మొదలుపెట్టారు.నమ్ముకున్న కార్యకర్తలు ఎందుకిలా అని అడిగితే అభివృద్ధి కోసం అంటూ జవాబు చెప్తుండటంతో ఏమి అనలేని పరిస్థితి నెలకొందనే పార్టీల అధిష్టానం వర్గాల్లో చర్చ కొనసాగుతుంది.నేరుగా కాకున్నా చాటుగా అయినా సరే ఎవరి అభివృద్ధి కోసం అంటూ గుసగుసలు వినిపిస్తుండటం గమనార్హం. అయోమయంలో కార్యకర్తలు: నాయకులు వారు దారి వారు చూసుకుంటుండడంతో సామాన్య కార్యకర్తల భవిషత్తు అగమ్యగోచరంగా మారిందనటంలో సందేహం అక్కర్లేదేమో అనే వార్తలు వినిపిస్తున్నాయి.భజన మండలి భక్తులను వెంట తీసుకువెళ్తున్న నాయకులు, నిజాయితీగల కార్యకర్తలను మాత్రం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాత నాయకులు వారి స్వార్థం కోసం పార్టీని విడిచి వెళ్లినా, అధినాయకత్వం మీద నమ్మకంతో ఇంకా పార్టీలోనే కొనసాగుతున్న కార్యకర్తలు ఎందరో ఉన్నారు. అయితే రేపటి రోజున ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితుల్లో, సరైన దారి చూపే నాయకుడు లేక కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నట్టు తెలుస్తోంది. కొత్త నాయకుల హంగామా: పాత నాయకులు వెళ్ళడంతో మొదలైన అయోమయం, కొత్త నాయకుల రాకతో గందరగోళంగా నెలకొన్నట్లు తెలుస్తోంది...కొత్తగా పార్టీలోకి వచ్చిన



నాయకులుగాని,కొత్తగా బాధ్యతలు చేపట్టిన నాయకులు గానీ తమ వారిని మాత్రమే ముందుకు తీసుకెళ్తూ, అధిష్టానం దృష్టిలో పడేందుకు పూర్తి స్థాయిలో హంగామా సృష్టిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తమకంటూ ప్రత్యేక కోటరీని నిర్మిస్తూ, భవిష్యత్తులో తమకు ఎదురులేకుండా చేసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారని విశ్వసనీయ వర్గాల సమాచారం. అయితే పార్టీ అంతర్గత వ్యవహారాలు చక్కదిద్దే పని పక్కన పెట్టి, వారి పదవులను కాపాడుకునేందుకే కొత్త నాయకులు హంగామా సృష్టిస్తున్నారని గుసగుసలు వినబడుతున్నాయి. పాత వారికి పంగనామం: కొత్తగా పార్టీలోకి చేరిన నాయకుల వల్ల పార్టీని నమ్ముకొని ఉన్నవారికి అవకాశాలు తగ్గుతున్నాయని ఎక్కువ మంది సీనియర్ నాయకులు, కార్యకర్తల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. కన్నతల్లి లాంటి పార్టీని వదిలేసి వచ్చిన వారికి పెద్దపీట వేస్తూ, తమను అవమానిస్తున్నారని పార్టీల అంతర్గత సమావేశాల్లో అభ్యంతరాలు లేవనెత్తుతున్న పరిస్థితి అన్ని పార్టీల్లోనూ కనిపిస్తున్న, వినిపిస్తున్న ఆరోపణలు ఉన్నాయి. గెలుపు మాత్రమే లక్ష్యం అంటూ అందరినీ చేర్చుకుంటే,తమ పరిస్థితి ఏమిటని సీనియర్ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలప్పుడు కోసం పార్టీలు మారుతున్న నాయకులతో కార్యకర్తలే కాదు, అధిష్టానానికి కూడా నష్టమే అనేది రాజకీయ విశ్లేషకుల మాట. ఏది ఏమైనా కేవలం స్వలాభం కోసం,వారి అభివృద్ధి కోసం మాత్రమే ఎక్కువ శాతం నాయకులు గోడ మీద పిల్లుల పార్టీలు మారుతూ జంపింగ్ జపాంగ్ అనే పదానికే కొత్త అర్థం తీసుకువస్తున్నట్లు బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి.అటువంటి నాయకులతో తస్మాత్ జాగ్రత్త అంటూ సందేట్లో సడేమియాల సలహాలు ఎన్నికల సమయంలో కాస్త ఆటవిడుపు అనుకోవచ్చేమో.

# కరీంనగర్ వార్త

## జిల్లా స్థాయి ప్రతిభాపాటవ పరీక్ష

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:**

జిల్లాస్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభ పోటీలు సోమవారం కరీంనగర్ లోని సాన్వి జూనియర్ కాలేజ్ నిర్వహించినట్లు సాన్వి విద్యాసంస్థల చైర్మన్ మునీందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రాష్ట్ర స్థాయి సాంఘిక శాస్త్ర ఫోరం



అధ్యక్షుడి సూచనల మేరకు పాఠశాల మండల స్థాయిలో పోటీలు నిర్వహించబడినట్లు తెలిపారు.జిల్లాలోని 16 మండలాల నుండి జడ్.పి.హెచ్.ఎస్ విభాగం, మోడల్ స్కూల్, కేజీబీవీ భాగాల నుండి విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు.గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు..క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తిరుపతి, ప్రధాన కార్యదర్శి ఏ. కుమారస్వామి, కోశాధికారి పుల్లూరి రవీందర్, ఉపాధ్యక్షుడు ముంతాజ్ ఫాతిమా,రాష్ట్ర బాధ్యుడు అవధూత శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు కిరణ్ అండ్ సంపత్ ముల్కల కుమార్, శివకుమార్, సంపత్, పాల్గొన్నారు.

## అల్గునూర్ లో ఎమ్మెల్యే ప్రచారం...

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

కరీంనగర్ కార్పొరేషన్ 8 వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థిగోపు మల్లారెడ్డి ని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరుతూ మానకొండూర్ ఎమ్మెల్యే సోమవారం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూప్రజా సంక్షేమం లక్ష్యంగా, అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని మానకొండూర్



ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. సోమవారం కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని 8వ డివిజన్ లో కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి తరఫున ఆయన ఎన్నిక ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి పలకరించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పాటుపడుతున్నదని చెప్పారు. గత పాలకులు అభివృద్ధిని విస్మరిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి ఏమిటో చేసి చూపించిందన్నారు.అభివృద్ధి కాంగ్రెస్ పాలనలోనే సాధ్యమన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనే గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గోపు మల్లారెడ్డి గురించి తెలియని వారు ఈ డివిజన్ లో ఉండరని, మల్లారెడ్డిని గెలిపిస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందన్నారు. ఈ ప్రచారంలో 8వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తమ్మనవేణి రమేష్ యాదవ్, మాజీ డివిజన్ కార్పొరేటర్ సల్ల రవీందర్ తోపాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నగదు పురస్కారం

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:**

విద్యార్థులలో సమగ్ర అభివృద్ధి, నేర్చుకోవాలనే ఆసక్తి, ఆరోగ్యకరమైన పోటీతత్వం ఉండాలని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ప్రసాద రావు అన్నారు. సోమవారం పారమిత పాఠశాలలో రాష్ట్ర స్థాయి విజ్ కిడ్ కాంటెస్ట్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో గణితం, సైన్స్ ప్రతిభను వెలికితీసేందుకు విజ్ కిడ్ పరీక్షను ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని తెలిపారు. పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు, ప్రతి తరగతి నుండి పదిమంది విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, నగదు ప్రోత్సాహకాలు అందజేస్తామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3000 పైగా విద్యార్థులు పాల్గొన్నారని చెప్పారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన 60 మంది విద్యార్థులకు దాదాపు 4 లక్షల రూపాయల నగదు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పారమిత పాఠశాలల డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, వినోద్ రావు, వి.యు.యం. ప్రసాద్, హన్మంత రావు, ప్రిన్సిపాల్ గోపికృష్ణ సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు, పాల్గొన్నారు.




## ఎల్ఐసి ఏజెంట్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**

ఎల్ఐసి హుస్నాబాద్ బ్రాంచ్ ఆఫీస్ పరిధిలో ఏజెంట్ గా పని చేస్తున్న సీనియర్ ఏజెంట్ ఎం బొందయ్య గత పది రోజుల కిందట తీవ్ర అనారోగ్యం తో మరణించారు. తమ తోటి ఏజెంట్ అనారోగ్యం తో అకాల మరణం చెందడం పట్ల ఏజెంట్లు విచారం వ్యక్తం చేసి బొందయ్య



కుటుంబానికి తోచినంతలో ఆత్మీయ ఆర్థిక సాయం అందించాలని తలచారు. ఏజెంట్ వాట్సాప్ గ్రూప్ లో ఆర్థిక సాయం ఇవ్వాలని అభ్యర్థించారు. స్పందించిన ఏజెంట్ మిత్రులు, ఆఫీస్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది అందరూ కలిసి ఇచ్చిన ఆత్మీయ అమౌంట్ 36,550 రూపాయలను సోమవారం రోజున మృతుడు బొందయ్య కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమం లో లియాఫీ అధ్యక్షులు గట్టు రాములు, ప్రధాన కార్యదర్శి వేముల వీరస్వామి, కోశాధికారి గౌరబోయిన కొమురెల్లి, ఏజెంట్లు బాలయ్య, రాజు,విజయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. మృతుడి కుటుంబ సభ్యులు ఆర్థిక సాయం అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో వొడితల ప్రణవ్ జోరు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ దూసుకెళ్తుంది. ఓ వైపు కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ, పదేళ్లలో జరగనివి, రెండేళ్లలో జరిగిన పనులను ప్రజలకు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ వివరంగా తెలియజేస్తున్నారు. హుజురాబాద్ పట్టణంలోని 26 వార్డులలోని కాంగ్రెస్ అభ్యర్థి పుల్లూరి శ్రీకాంత్ కు చేతి గుర్తుకు వేటు వేయాలంటూ ఇంటి, ఇంటికి ఎన్నికల ప్రచారం చేశారు. ప్రచారం చేసే సమయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఈసారి పక్కగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తామని హామీ ఇస్తున్నారు. ప్రజలను నిండు మనసుతో ఆశీర్వదిస్తే మరింత బాధ్యతగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మాజీ ఎంపీటీసీ తాళ్లపల్లి రాములు మృతి

**నివాళులు అర్పించిన పోలాడి రామారావు, ప్రజా ప్రతినిధులు...**

**మనకొండూరు, ప్రభాతవార్త:**

మానకొండూర్ మండల పరిధిలోని వన్నారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ తాళ్ళపల్లి రాములు సోమవారం ఆకస్మిక మరణం బాధాకరం అని ఇదే గ్రామానికి చెందిన సీనియర్ సిటిజన్ రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు విచారం వ్యక్తం చేశారు.రెండు సార్లు గ్రామ ఉప సర్పంచ్ గా, గట్టుదుద్దెనపల్లి. శంశాబాద్ వన్నారం గ్రామాల ఎంపీటీసీ గా ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలిచి గ్రామాల అభివృద్ధికి రాములు చేసిన విశేష సేవలు చిరస్మరణీయం అని పోలాడి రామారావు తో పాటు వన్నారం సర్పంచ్ తాళ్ళపల్లి సంపత్, ఉప సర్పంచ్ బాకారపు రాములు, మాజీ సర్పంచ్ లు బాకారపు శ్రీనివాస్, మద్దెల లక్ష్మయ్య, మాజీ ఎంపీటీసీ గంగుల రవి, దుద్దెనపల్లి సర్పంచ్ కనకం సంపత్, మాజీ సర్పంచ్ పెంచాల రాజయ్య, శంశా బాద్ మాజీ సర్పంచ్ బాకారపు రమేష్, సర్పంచ్ మెరుగు సంపత్ కళావతి తదితరులు కొనియాడారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపి నివాళులర్పించారు.



## లంబాడిపల్లిలో నీటి ఎద్దడి తీర్చుటకు చర్యలు

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ వారి ఆదేశముల క్రమము జిల్లా కలెక్టర్ సూచనల మేరకు, రాబోయే వేసవిలో గ్రామములలో నీటి ఎద్దడిని అధిగమించుటకు, త్రాగునీటి సరఫరా



కార్యాచరణ ప్రణాళిక ఏర్పాటు చేయుటకై చిగురుమామిడి మండలం లంబాడిపల్లి గ్రామం లో సోమవారం రోజున సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి,మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు సురేష్, ఎంపీడీఓ టి విజయ్ కుమార్, ఎంపీవో ఎండీ ఖాజా మొయినుద్దీన్, పంచాయతీ కార్యదర్శి పద్మావతి గార్లు కలిసి గ్రామాన్ని సందర్శించారు. నీటి పైపు లైన్లు, గేట్ వాల్స్, మంచి నీటి బావులను వాటి వాడకాను పరిశీలించారు. ప్రతి ఇంటికి నీటి వాడకం, నీటి సరఫరా తీరుపై గ్రామ పంచాయతీ సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు. గ్రామం లో మంచి నీటి ఎద్దడి అదిగమించుటకు, నీటి కొరత లేకుండా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని సర్పంచ్ సంపత్ రెడ్డి అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నక్క ఓదెలు, వార్డు సభ్యులు జెట్టి సంపత్, జీల స్రవంతి, చందబోయిన శ్రీలత, మంద లక్ష్మణ్, సిబ్బంది పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్లకు మళ్ళీ నిరాశ..

**తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్,జిల్లా అధ్యక్షులుహరి అశోక్ కుమార్,**

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త.**

గత తొమ్మిదేళ్లుగా ఆందోళనలు చేస్తున్నప్పటికీ పెన్షనర్లకు ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు ఇవ్వకుండా 2026 2027 బడ్జెట్ నిరా శాపర్చింది. ఉద్యోగులకు, పెన్షనర్లకు ఆదాయపు పన్ను పరిమితిని కనీసం రూ. 15 లక్షలవరకు అయినా పెంచలేదు.గతంలో ఎంత పరిమితి ఉందో అంతే ఉంచడం శోచనీయం కుటుంబ పెన్షన్ పై మాత్రమే మినహాయింపును రూ. 25,000 నుంచి రూ. 40,000 కు పెంచి కొంచెం ఊరట నిచ్చింది.



## ఉస్మానియా నుండి లింగారెడ్డి కి డాక్టరేట్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**
హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న కాటిపల్లి లింగారెడ్డికి ఉస్మానియా విశ్వవిద్యా



లయం కామర్స్ విభాగంలో డాక్టరేట్ లభించింది. కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకులలో ఆర్థిక సాంకేతిక సేవల వినియోగము అనే అంశంపై ఉస్మానియా విశ్వవిద్యాలయం, కామర్స్, మేనేజ్ మెంట్ విభాగము ప్రొఫెసర్ కనుకుంట్ల శంకరయ్య ఆధ్వర్యంలో లింగారెడ్డి పరిశోధన పూర్తి చేశారు. కాగా సోమవారం యూనివర్సిటీలో పరీక్షల నియంత్రణ విభాగం లింగారెడ్డికి వాణిజ్య శాస్త్రంలో పి.హెచ్.డి ని ప్రకటించారు. ఉస్మానియా నుండి పి.హెచ్.డి పొందిన లింగారెడ్డిని ఉస్మానియా ఆచార్య బృందం ప్రొఫెసర్ కృష్ణ చైతన్య, ప్రొఫెసర్ పాట్రిక్, ప్రొఫెసర్ శేఖర్, ప్రొఫెసర్ చెన్నప్ప, ప్రొఫెసర్ శ్రీనివాస రావు, ప్రొఫెసర్ శ్రీనివాస్ లు అభినందించగా తోటి అధ్యాపకులు, విద్యాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ కౌన్సిలర్ తొగరు సదానందం

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**
హుజూరాబాద్ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ



ఎంపిపి, మాజీ కౌన్సిలర్ తొగరు సదానందం పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు మేకల తిరుపతి, మండల అధ్యక్షులు కొల్లూరు కిరణ్, మాజీ చైర్మన్ వద్దూరు విజయ్ కుమార్, మాజీ కౌన్సిలర్ తోట రాజేంద్రప్రసాద్, గూడూరి స్వామి రెడ్డి, కాజీపేట శ్రీనివాస్, ఖాలిక్ హుస్సేన్ పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడలు ప్రారంభం

**హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:**
హుజూరాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల మైదానంలో సోమవారం సిఎం కప్ మండల స్థాయి క్రీడలు ప్రారంభమయ్యాయి. కబడ్డీ, ఖోఖో బాల బాలికలకు జరిగాయి. కబడ్డీ బాలురు 4 జట్లు, బాలికలు 5 జట్లు, ఖోఖో లో బాలికలు 4 టీం లు, బాలురు 5 టీమ్స్ పాల్గొన్నాయి. కబడ్డీ బాలిక విభాగంలో చెల్పూర్ క్లస్టర్ సిర్స పల్లి ద్వితీయ స్థానం, బాలుర విభాగంలో సిర్సపల్లి, చెల్పూర్ మొదటి రెండు స్థానాలు పొందాయి. ఖోఖో లో చెల్పూర్, జూపాక మొదటి రెండు స్థానాలు, బాలుర విభాగంలో చెల్పూర్, సిర్సపల్లి మొదటి రెండు స్థానాలు పొందాయి. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ హెచ్ఎం పి. మమత, పిఎస్ హెచ్ఎం ప్రతాప రెడ్డి, పిజి పేట గౌరవ అధ్యక్షులు సొల్లు సారయ్య, ఎస్జిఎఫ్ సెక్రెటరీ చిరుత శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్లు కె. రేణుక, సత్యానందం, పి. రాజు, పి. భాగ్యలక్ష్మి, ఎస్. అఖిల, సునీల్ కుమార్, వెంకటస్వామి, క్రీడాకారులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి

### - కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లో చేరిన రేగుల రాజేశం లత

**వేములవాడ, ప్రభాతవార్త:**
వేములవాడ మున్సిపల్‌లో బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పార్టీ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనరసింహ రావు



కోరారు. ంవేములవాడ మున్సిపల్ విలీన గ్రామం శాత్రాజుపల్లి 1వ వార్డు కాంగ్రెస్ నాయకులు రేగుల లత, రాజేశం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో సోమవారం చేరారు. వీరితోపాటు 100కి పైగా బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి చల్మెడ లక్ష్మీనరసింహ రావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వేములవాడ మున్సిపల్‌పై బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**వేములవాడ, ప్రభాతవార్త:**
మాజీ రాజ్య సభ సభ్యుడు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అధినేత జోగినపల్లి సంతోష్ రావు స్వయంగా తాను కెమెరాలో బంధించిన పక్షుల చిత్రాలను కలిపి రూపొందించిన నూతన క్యాలెండర్‌ను బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ చల్మెడ లక్ష్మీనరసింహ రావు వేములవాడ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించి, అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా జోగినపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరితోసేన కార్యక్రమం చేపట్టి



కోట్లాది మొక్కలు నాటడమే కాకుండా ప్రతి ఒక్కరితో నాటిస్తూ తనవంతుగా తోడ్పడుతూ అందులో భాగంగా తాను స్వయంగా తీసిన పక్షుల చిత్రాలతో కూడిన క్యాలెండర్‌గా రూపొందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మెంబర్ కమల్ గౌడ్ తదితరులున్నారు.

## బేరసారాలు...

### - నేడు విత్ డ్రాలకు చివరి రోజు

**వేములవాడ, ప్రభాతవార్త:**
నేటితో మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్ వేసిన అభ్యర్థుల విత్ డ్రా గడువు ముగియనుంది. 28 వార్డులకు 260 నామినేషన్లు వచ్చాయి. ప్రధాన పార్టీలతోపాటు ఇండిపెండెంట్, రెబల్స్ అభ్యర్థులు ఉన్నారు. ప్రధాన పార్టీల నుంచి నామినేషన్లు వేసిన అభ్యర్థులకు రెబల్స్ బెడద ఉండకుండా బేరసారాలు జోరందుకున్నాయి. కాంగ్రెస్, బిఆర్ఎస్‌లో కొంత వరకు రెబల్స్ బెడద ఉండగా, బిజెపిలో మాత్రం ఆ పరిస్థితి లేదు. 28 వార్డులలో బిజెపి నుంచి ఒకరి చొప్పున నామినేషన్ వేయడంతో సోమవారం రోజున 28 అభ్యర్థులకు సంబంధించి బి ఫారం పత్రాలను ఆ పార్టీ నాయకులు ప్రతాప రామకృష్ణ ఎన్నికల అధికారులకు అందజేశారు. ఎలాగైనా చైర్మన్ పీఠాన్ని దక్కించుకునేందుకు ప్రధాన పార్టీలు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నాయి. రెబల్స్‌తో సీట్లు కొల్పోయే అవకాశం ఉండకుండా నజరానాలు, పనులు చేస్తామని హామీలు ఇచ్చి బుజ్జగించే ప్రయత్నాలను ముమ్మరం చేశారు. టికెట్ రాని వారు నిరాశ చెందొద్దని, భవిష్యత్‌లో సమచిత స్థానాలు కల్పిస్తామని బుజ్జగిస్తున్నారు. భవిష్యత్‌ను పరిక్షించుకునేందుకు ఇండిపెండెంట్‌గా బరిలో దిగేందుకు చాలా చోట్ల సిద్ధమవుతున్నారు. ఈ రోజు మధ్యాహ్నం వరకే బరిలో నుంచి తప్పుకునేందుకు అవకాశం ఉన్నందున ఎంత మంది తప్పుకుంటారో బరిలోకి వచ్చే వారు ఎందరో సాయంత్రం లోగా తేలనుంది.

# హుజూరాబాద్ వార్త

## మహాశివరాత్రి జాతర ఆహ్వాన వాల్ పోస్టర్ల ప్రారంభం

**వేములవాడ, ప్రభాతవార్త:**
వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో రాబోయే మహాశివరాత్రి



జాతర సందర్భంగా ఆహ్వాన వాల పోస్టర్లను తెలంగాణ వ్యాప్తంగా అతికించేందుకు ఏర్పాట్లు చేపట్టారు. ఫిబ్రవరి 14, 15, 16 తేదీలలో జరుగనున్న మహాశివరాత్రి జాతరకు సంబంధించి తొలి వాల్ పోస్టర్‌ను ఆలయ పర్యవేక్షకులు జి.శ్రీనివాస్ శర్మ ప్రారంభించారు. ఈ జాతరకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి రానున్న నేపథ్యంలో, జాతర వివరాలు భక్తులకు తెలియజేసేందుకు వాల్ పోస్టర్ల ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆలయ వర్గాలు తెలిపారు.

## మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి ఎన్నారై మోతె బాబు విరాళం

**చందుర్తి ప్రభాతవార్త**
చందుర్తి మండల కేంద్రంలో నిర్మాణమవుతున్న శ్రీ మల్లికార్జున స్వామి ఆలయానికి చందుర్తి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ ఎన్నారై మోతె బాబు తన కూతురు వైష్ణవి చేతుల మీదుగా సోమవారం 1,11,116



లక్షల రూపాయలను స్థానిక గౌడ సంఘ నాయకులు కత్తి తిరుపతి గౌడ్, గుగ్గిళ్ళ గంగాధర్ గౌడ్ క అందజేశారు, ఈ సందర్భంగా ఎన్నారై మోతే బాబు మాట్లాడుతూ చందుర్తి మండల కేంద్రంలో గౌడ సంఘ నాయకులు శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ సమీపంలో శ్రీ మల్లికార్జున స్వామి ఆలయాన్ని నిర్మించడం శుభపరిణామం అన్నారు,గ్రామ అభివృద్ధిలో తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు, మోతే బాబు ఇప్పటికే గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందించారు, ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేసిన మోతే బాబును చందుర్తి ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోతె రాములు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తపాల సేవల విస్తరణకు కొత్త ఫ్రాంచైజీలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

తపాల శాఖ సేవలను ప్రజలకు మరింత వేగంగా అందించేందుకు పెద్దపల్లి విభాగం పరిధిలో కొత్తగా ఫ్రాంచైజీలను ఏర్పాటు చేస్తున్నట్లు తపాల పర్యవేక్షకులు కె. శివాజీ ఒక ప్రకటనలో తెలిపారు. వేగవంతమైన తపాల (స్పీడ్ పోస్ట్), పార్శిల్, అంతర్జాతీయ సేవల బుకింగ్, పంపిణీని విస్తరించేందుకు ఈ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. 18 ఏళ్లు నిండిన వారు, కనీసం ఇంటర్మీడియట్ చదివిన వారు దీనికి అర్హులని, కేవలం వస్తువుల పంపిణీ సేవలకైతే పదవ తరగతి ఉత్తీర్ణత ఉంటే సరిపోతుందని, ప్రాథమిక కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి అని ఆయన వివరించారు. ఈ సేవల ద్వారా కమిషన్ రూపంలో మంచి ఆదాయం పొందే అవకాశం ఉందని తెలిపారు. ఆసక్తి గల వారు తపాల శాఖ అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాల కోసం స్థానిక తపాల కార్యాలయాన్ని లేదా పెద్దపల్లిలోని ప్రధాన కార్యాలయాన్ని సంప్రదించవచ్చని కోరారు.

## గంజాయి విక్రేతల అరెస్ట్



పెద్దపల్లి, ప్రభాతవార్త:

జల్సాలకు అలవాటుపడి గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను పెద్దపల్లి టౌన్ పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. కరీంనగర్‌కు చెందిన ఖాజా బషిరుద్దిన్, షోయబ్ అక్తర్ అనే యువకులు నాగపూర్ నుండి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి, ఇక్కడ ఎక్కువ ధరకు అమ్మేందుకు ఆటోలో వెళ్తుండగా పోలీసులకు చిక్కారు. ఉదయం 11:30 గంటల ప్రాంతంలో కలెక్టరేట్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా వీరిని పట్టుకున్నారు. నిందితుల వద్ద నుండి సుమారు 40 వేల రూపాయల విలువైన 807.52 గ్రాముల ఎండు గంజాయిని, రవాణాకు వాడుతున్న ఆటోను పోలీసులు సీజ్ చేశారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## లేబర్ కోడ్స్ రద్దుకై పోరుబాట



జూలపల్లి,ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేసి, పాత 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు పిలుపునిచ్చారు.ఈ మేరకు సోమవారం జూలపల్లి మండలంలోని కోనరావుపేట, తేలుకుంట,నాగులపల్లి గ్రామాల్లో సమ్మె ప్రచారం నిర్వహించి, తేలుకుంట గ్రామపంచాయతీ ఆవరణలో కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....గత వందేళ్లుగా కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ, యాజమాన్యాలకు లాభం చేకూర్చేలా కొత్త కోడ్స్ ఉన్నాయని విమర్శించారు. వీటి వల్ల పనిగంటలు 12 గంటలకు పెరగడమే కాకుండా, సమ్మె చేసే హక్కు నిర్వీర్యమవుతుందని, వేతనాలు అలాగే సంక్షేమం లోపించి కార్మికులు బానిసలుగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.అందుకే కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు జరిగే ఈ సమ్మెలో అంగన్వాడీ, గ్రామపంచాయతీ, ఆశ, మధ్యాహ్న భోజనం, ఆటో, భవన నిర్మాణ రంగాల కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జి. జ్యోతితో పాటు నాయకులు సత్తయ్య,రాజేశం, కళావతి,భాగ్యలక్ష్మి, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## ఆకెనపల్లిలో నరసింహ స్వామి కళ్యాణం,

గోదావరిఖని ,ప్రభాతవార్త:

రామగుండం నియోజకవర్గం అంతర్గాం మండలంలోని ఆకెనపల్లి గ్రామంలో లంబులాద్రి లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం, రథోత్సవం కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె స్రవంతి–సుధాకర్ సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పవిత్ర వేడుకలు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు, నియోజకవర్గ ప్రజల సుఖసంతోషాల కోసం స్వామివారిని ప్రార్థించారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. కళ్యాణం అనంతరం నిర్వహించిన రథోత్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువతతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:





మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని జిల్లాల్లో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమీషనర్ ఐ. రాణి కుముదిని ఆదేశించారు. సోమవారం రాష్ట్ర రాజధాని నుండి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె ఎన్నికల సన్నద్ధతపై సమీక్షించారు. పెద్దపల్లి కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ.. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ప్రతి ప్రక్రియ పారదర్శకంగా జరగాలని సూచించారు. నామినేషన్ల ఉపసంహరణ తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా ప్రకటన, స్వతంత్రులకు గుర్తుల కేటాయింపు నిబంధనల మేరకే పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కోసం అవసరమైన బ్యాలెట్ బాక్సులు, పత్రాలను సిద్ధం చేయడంతో పాటు పోలింగ్ బృందాలు, డిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఫలితాల అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్, మేయర్ ఎన్నికల కోసం ఫారం2లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులకు ముందస్తు సమాచారం అందించాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవా

మ్తండలంలో ఆయా గ్రామాలలో ప్రభుత్వ పశు వైద్య కళాశాల హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మండల పశు వైద్యాధికారి గండు సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు మండలంలోని ఈనెల మూడున పెద్దంపేట్ మోట్లపల్లి ఐ ద వ తేదీన అంకంపల్లి ఆశన్నపల్లి ఏడున కూరారం పందిళ్ళ గ్రామాలలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఆయా గ్రామాల్లోని రైతులు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు

## సోషల్ టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభా పాటవాలు



పెద్దపల్లి, ప్రభాతవార్త:

విద్యార్థుల్లో దాగిన ప్రతిభను వెలికితీసేందుకు జిల్లా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట సోమవారం పెద్దపల్లి పట్టణంలోని అమర్చంద్ కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. ఓఎం ఆర్ పద్ధతిలో 100 మార్కులకు నిర్వహించిన ఈ పరీక్షలో జిల్లా నలుమూలల నుండి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిఈఓ శారద విజేతలకు నగదు ప్రోత్సాహకాలు, ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇలాంటి పోటీ పరీక్షలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని, పదవ తరగతి నుండే పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనేలా సిద్ధం చేస్తాయని అన్నారు. పరీక్షల పట్ల భయాన్ని పోగొట్టి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడంలో ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని కొనియాడారు. ఈ పరీక్షలో తెలుగు, ఇంగ్లీష్ మీడియం విభాగాల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులను ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్‌కు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ క్వాలిటీ కోఆర్డినేటర్ పీఎం షేక్, జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు చైర్మన్ హనుమంతు, సోషల్ ఫోరం సలహాదారు ఆగయ్య, ప్రధానోపాధ్యాయులు సట్టు పురుషోత్తం, టిఎసఎస్టిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగం శ్రీనివాస్, జిల్లా కోశాధికారి ముద్రబోయిన కుమారస్వామి, నాయకులు భాస్కర్, గడ్డం రాజనర్సు, కొండం శ్రీనివాసరెడ్డి, గుర్రం గంగారెడ్డి, మూల శ్రీనివాస్, రామచంద్రన్, పట్టెం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## 166 మంది బాలల విముక్తి సిపి అంబర్ కిషోర్ వెల్లడి

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



బాలల భద్రతే లక్ష్యంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో నిర్వహించిన ఆపరేషన్ స్మైల్ 12 ద్వారా 166 మంది చిన్నారులకు విముక్తి కల్పించినట్లు పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ తెలిపారు. జనవరి నెల అంతా సాగిన ఈ తనిఖీల్లో పెద్దపల్లి జిల్లాలో 48 మందిని, మంచిర్యాల జిల్లాలో 118 మందిని గుర్తించామని, అక్రమంగా బాలలను పనిలో పెట్టుకున్న వారిపై 20 కేసులు నమోదు చేసి 20 మందిని అరెస్ట్ చేశామని వివరించారు. ఈ ఆపరేషన్ కోసం ఎసఐలు, ప్రత్యేక సిబ్బందితో కూడిన టీమ్‌లను ఏర్పాటు చేసి విస్తృతంగా సోదాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. బాల కార్మిక వ్యవస్థను అంతం చేసేందుకు పోలీస్ శాఖతో పాటు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్, ఎడ్యుకేషన్, హెల్త్ మరియు చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్లు సమిష్టిగా కృషి చేశాయని, ఈ విజయంలో భాగస్వాములైన అధికారులను, సిబ్బందిని సిపి అభినందించారు. బాలల హక్కులను కాపాడటం అందరి బాధ్యతని, ఎక్కడైనా బాల కార్మికులు కనిపిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 లేదా డయల్ 100కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చిన్నారులను పనుల్లో పెట్టుకుంటే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## పశు వైద్య శిబిరాలుసద్వినియోగం చేసుకోవాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:




జిల్లాలోని పశు పోషకుల సౌకర్యార్థం ఫిబ్రవరి 1 నుండి 7వ తేదీ వరకు ప్రత్యేక పశు వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ సేవా పథకంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన 54 గ్రామాల్లో నిపుణులైన పశు వైద్యులచే ఈ శిబిరాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రతిరోజూ ఉదయం 6 గంటలకే ఈ శిబిరాలు ప్రారంభమవుతాయని, పశు పోషకులు తమ మూగజీవాలను తీసుకొచ్చి అవసరమైన చికిత్సలు చేయించుకోవాలని ఆయన సూచించారు. ఈ శిబిరాల్లో జబ్బుపడిన పశువులకు చికిత్సతో పాటు, గర్భకోశ వ్యాధుల నిర్ధారణ, చూలు పరీక్షలు, శస్త్ర చికిత్సలు, దూడలకు ఏలికపాముల నివారణ మందుల పంపిణీ మరియు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. వీటితో పాటు పశువుల పోషణ, సంరక్షణ మరియు పశుగ్రాసాల సాగుపై పశువైద్యులు రైతులకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. వారం రోజుల పాటు సాగే ఈ శిబిరాల నిర్వహణ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, గ్రామాల్లో నేరుగా అందించే ఈ సేవలను రైతులు తప్పకుండా వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

## బోర్వెల్ ప్రారంభం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త

మండలంలోని ఎద్దులాపూర్ గ్రామంలో రూ 5 లక్షల నిధులతో చేపట్టిన బోర్వెల్ ను సోమవారం ప్రారంభించారు. గ్రామంలో మంచినీటి సౌకర్యం పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయరమణారావు ఐదు లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించారు. ఈ సందర్భంగా బోర్వెల్ వేయించి మంచినీటి ట్యాంకు కనెక్షన్ ఇప్పించి బోర్ వెల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, స్థానిక సర్పంచ్ మామిడి లత అశోక్, ఉప సర్పంచ్ హరీష్, వార్డు సభ్యులు జక్కుల కొమురయ్య, అల్లం రాజకుమార్, మాజీ ఉపసర్పంచులు తాళ్ల పెల్లి మోగి గిలయ్య, గొర్ల దేవేందర్, నాయకులు మాజి వార్డు సభ్యులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సీపీ సమీక్ష

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి సభా ప్రాంగణ పరిశీలన**

చొప్పదండి ప్రభాతవార్త,



ఈ నెల 5వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కరీంనగర్ జిల్లా పర్యటన సందర్భంగా ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం చొప్పదండి నియోజకవర్గంలోని గుమ్లాపూర్ సభా ప్రాంగణం, హెలిపాడ్ , పార్కింగ్ స్థలాలను స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి పోలీస్ కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సభా ప్రాంగణ మ్యాప్ ఆధారంగా భద్రతా పరంగా తీసుకోవాల్సి న జాగ్రత్తలను, బారికేడ్ల నిర్మాణ శైలిని సీపీ పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పటిష్టమైన బారికేడ్ విధానాన్ని అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. సభా ప్రాంగణం పరిసర ప్రాంతాలను డ్రోన్ కెమెరాల ద్వారా క్షుణ్ణంగా పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లు భౌగోళిక పరిస్థితులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు వివరించారు. సభకు వచ్చే వాహనాల కోసం కేటాయించిన పార్కింగ్ స్థలాలను పరిశీలించి, ట్రాఫిక్ జామ్ కాకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, ఎక్కడా చిన్నపాటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని సీపీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ గుమ్లాపూర్ సర్పంచ్ లింగాల ఆనంద్ మండల తహసిల్దార్ పి నవీన్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ త్రిపాల్ సింగ్ కాంగ్రెస్ పార్టీ చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానాపురం చందు నాయకులు మునిగాల సుధాకర్ గౌడ్ గుర్రం రమేష్ గౌడ్, మా ఊరం రాములు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన మానిటరింగ్ ప్రత్యేక బృందం

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను జిల్లా ప్రత్యేక ఇన్స్పెక్షన్ టీం సందర్శించారు. ఉదయము ప్రార్థన సమయము నుంచి సాయంత్రం నాలుగున్నర గంటల వరకు పాఠశాలలో విద్యాబోధన వసతుల పరిశీలన విద్యార్థుల స్థాయి అన్ని రికార్డులను సంపూర్ణంగా పరిశీలించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనము మార్కుల రిజిస్టర్స్ సీసీఈ రిజిస్టర్స్ ల్యాబ్స్ ఉపాధ్యాయుల బోధన ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణ గురించి పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా పర్యవేక్షణ బృందంసంతృప్తిని తెలిపారు. ఈ టీం నోడల్ ఆఫీసర్ దామోదర్ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి చెందాలని సూచించారు పాఠశాలలో ఒక పెయింటింగు స్టిచ్చింగ్ ఉపాధ్యాయుల పనిపట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరుగురు ఉపాధ్యాయులతో కూడి ఉన్న పర్యవేక్షణ బృందము ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ దీక్షి త్ల,లక్ష్మణ్ కుమార్, రాజమోళి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రూలలో ప్రసవాలు పెంచాలి

**జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ**

చొప్పదండి ప్రభాతవార్త,



పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా వైద్యాధికారి వెంకటరమణ సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్యను పెంచాలని స్థానిక వైద్యులకు సూచించారు. ప్రోగ్రాం అధికారి సన జువేరియా మాతా శిశు పోషకాహారం, స్వామి డిపిఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వార్డులను, ప్రసూతి వార్డులను, లాబరేటరీ మందులు గదిని తనిఖీ చేసి, రికార్డులు, రిజిస్టర్స్ రిపోర్ట్స్ పరిశీలించారు ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలతో మాట్లాడుతూ తల్లి బిడ్డల ఆరోగ్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రుల లోనే కాన్పు కావాలని, అదే విధంగా సాదారన కాన్పుల ప్రాధాన్యత గూర్చి తెలియజేశారు. ఆసుపత్రి నిర్వహణ బాగుండాలి, రోగులకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. వెంకటరమణ వైద్యాధికారులు డాక్టర్ అనూష శ్రీ కీర్తన, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటస్వామి, సూపర్వైజర్ జి శ్రీదేవి , జాకీర్ హుస్సేన్ స్టాఫ్ నర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ మండల స్థాయి క్రీడల ఎంపిక పోటీలు ప్రారంభం

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని రుక్మాపూర్ సైనిక్ స్కూల్లో సీఎం కప్ మండల స్థాయి క్రీడల ఎంపిక పోటీలను ఎంపీడీవో ఆర్.వేణుగోపాల్ రావు, సైనిక్ స్కూల్ ప్రిన్సిపాల్ కే లింగయ్య లు ప్రారంభించారు. ఈ క్రీడా ఎంపిక పోటీల్లో కబడ్డీ,కోకోవాలీబాల్ అథ్లెటిక్స్, యోగ విభాగంలో నిర్వహించారు మండలంలోని రుక్మాపూర్, కాట్నపల్లి ఆర్నకొండ, రాగంపేట్,భూపాలపట్నం క్లస్టర్లు చొప్పదండి మున్సిపాలిటీ నుండి 120 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఆర్ వేణుగోపాల్ రావు మాట్లాడుతూ గ్రామం నుంచి గ్లోబల్ వరకు క్రీడాకారులు వెళ్లాలని ఉద్దేశంతోనే సీఎం కప్ నిర్వహిస్తున్నామని తెలియజేస్తూ అందరూ ఆటలాడుతూ తమ ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని ఆకాంక్షి ంచారు. సైనిక్ స్కూల్ ప్రిన్సిపాల్ లింగయ్య మాట్లాడుతూ మట్టిలో మాణిక్యం లాంటి క్రీడాకారులు గ్రామాల్లోనే ఉన్నారని వారిని వెలికి తీయాలని కోరారు. మండల యస్ జి ఎఫ్ సెక్రెటరీ కే కృష్ణ మాట్లాడుతూ మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు అసెంబ్లీ నియోజకవర్గస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ఎం చంద్రశేఖర్,ఎం రాజ్ కుమార్,బి రాజ్ కుమార్,ఈ స్నేహలత,సుమన్,రామకృష్ణ తదితరులుపాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన సామాజికవేత్త తుడి లచ్చన్న

గంగాధర,ప్రభాత వార్త:



మండల కేంద్రంలోని ఘర్షకుర్తి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కోలకాని ప్రభాకరు మరియు చిప్ప భూలక్ష్మి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న సామాజికవేత్త టీ యల్ యువసేన అధినేత తుడి లచ్చన్న వారి ఇంటికి వెళ్లి పరామర్శించి వారి బాగోగులు తెలుసుకొని తక్షణ సహాయం కింద తల పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిందాం ఆంజనేయులు,ఉప సర్పంచ్ దాది లావణ్య హరీష్,మాజీ ఎంపీటీసీ తడి గొప్పల రమేష్, రజక సంఘం అధ్యక్షులు లింగంపల్లి అనిల్, టీ యల్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు

చొప్పదండి వార్త

## తక్కలపల్లి అంగన్వాడీలో చిన్నారులకు అక్షరాభ్యాసాలు

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండలం తక్కలపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్ర పరిధిలోని చిన్నారులకు సోమవారం సర్పంచ్ లత ఆధ్వర్యంలో అక్షరాభ్యాసాలు నిర్వహించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, పిల్లలు, గర్భిణీలు బాలింతలకు పౌష్టికాహారాన్ని కూడా పంపిణీ చేశారు, అంగన్వాడి టీచర్ కటకం రజిత, మమత, బాబాయి, వైద్య ఆరోగ్య సిబ్బంది, కిశోర బాలికలు, ఆశ వర్కర్ లక్ష్మి ్మ పాల్గొన్నారు

## నూక పల్లి మోడల్ స్కూల్లో ఖాళీ సీట్ల భర్తకి ప్రవేశానికి పరీక్ష

మల్యాల /ప్రభాతవార్త

మల్యాల మండలంలోని నూకపల్లిలో గల మోడల్ స్కూల్లో 2026 2027 విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రవేశ పరీక్ష నిర్వహణకు ఆసక్తిగల విద్యార్థు లు ఈనెల 28లో గా దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 19 న ఉంటుందని ప్రిన్సిపాల్ ఆదిత్య ఒక ప్రకటనలో తెలిపారు, పాఠశాలలో ఆరవ తరగతిలో 100, ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు కూడా ఖాళీ సీట్లు ఉన్నట్లు పేర్కొన్నారు, విద్యార్థులు తమ దరఖాస్తులను ఆన్లైన్లో చేసుకోవాలని మరిన్ని వివరాలకు పాఠశాలల సంప్రదించాలని ఆయన తెలిపారు,

## రేణుక ఎల్లమ్మకు 108 బిందెలతో జలాభిషేకం

మల్యాల /ప్రభాతవార్త

మల్యాల మండల కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవ వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి, గత నెల 25 నుండి ప్రారంభమైన ఉత్సవాల లో భాగంగా సోమవారం అంగడి బజార్ వద్ద ఎల్లమ్మ ఉత్సవ విగ్రహానికి భారీ ఎత్తున మహిళల తరలివచ్చి 108 బిందెల తో జలాభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు, కాగా, మంగళవారం రోజు ఎల్లమ్మ ఆలయంలో కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేసినట్లు గీత కార్మిక సంఘం నాయకులు తెలిపారు, కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తో పాటు పలువురు నాయకులు గీత కార్మిక సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకానున్నట్లు గౌడ సంఘం నాయకులు తెలిపారు,



## కల్యాణ లక్ష్మి చెక్

**కోనరావుపేటరూరల్,ప్రభాతవార్త:**

పేదింటి ఆడబిడ్డల వివాహాలు చేసేందుకు భరోసాగా నిలిచే కల్యాణ లక్ష్మి పథకం క్షేత్రస్థాయిలో నీరుగారిపోతోంది. అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వం అభాసుపాలవుతోంది. ప్రభుత్వం అందించిన ఆర్థిక సాయం సకాలంలో చేతికి అందనప్పటికీ, ఆ చెక్ కాస్తా కాలం చెల్లిన చెక్ గా మారడంతో, ఆ నిరుపేద కుటుంబం ఆందోళన చెందుతోంది. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. లబ్ధిదారు తెలిపిన వివరాలు ప్రకారం. గ్రామానికి చెందిన నేరెళ్ల పద్మ తన కూతురు రేవతి వివాహాన్ని ఏడాది క్రితం చేసింది. వివాహమైన తర్వాత ప్రభుత్వం అందించే కల్యాణ లక్ష్మి పథకం కింద ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంది. దీంతో ప్రభుత్వం రూ. 1,00,116 చెక్ ను ఏడాది తర్వాత మంజూరు చేసింది. జనవరి 20న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ధర్మారంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మండలానికి చెందిన 106 చెక్ లను లబ్ధిదారులకు అందజేశారు. ఇందులో పద్మ సైతం చెక్ ను అందుకొని మురిసిపోయింది. అయితే పద్మ తీసుకున్న చెక్ వ్యాలిడిటీ జనవరి 29 వరకు ఉంది. ఇక వెంటనే పద్మ తన కల్యాణ లక్ష్మి చెక్ ను జనవరి 21న కోనరావుపేట మండల కేంద్రంలోని కేడీసీసీ బ్యాంక్‌లో డిపాజిట్ చేసింది. ఇదంతా బాగానే ఉన్నప్పటికీ ఖాతాలో జమ చేసిన చెక్ డబ్బులు రాలేవని 27న బ్యాంక్ వెళ్లి చూడగా, సదరు అసిస్టెంట్ బ్యాంక్ మేనేజర్ వారంలోగా డబ్బులు జమఅవుతాయని సమాధానం చెప్పి పంపించారు.

## టికెట్ రాక నిరాశతో అభ్యర్థి అదృశ్యం

**వేములవాడ టౌన్, ప్రభాతవార్త:**

వేములవాడ మున్సిపాలిటీ నాలుగో వార్డు అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన తోటరాజు కనిపించడం లేదంటూ కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడం వేములవాడలో కలకలం రేపింది.నాలుగో వార్డు నుంచి అధికార పార్టీకి చెందిన ఇద్దరు ఆశావాహులు నామినేషన్ దాఖలు చేయగా, పార్టీ నాయకత్వం వారిద్దరిని పిలిపించి రాజుకు కాకుండా మరో అభ్యర్థికి టికెట్ కేటాయిస్తున్నట్లు స్పష్టం చేసినట్లు సమాచారం. దీంతో తీవ్ర నిరాశకు గురైన తోటరాజు సోమవారం ఇంట్లో ఉదయం టిఫిన్ చేసి ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయాడు. అనంతరం ఆయన ఫోన్ స్విచ్ ఆఫ్ కావడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు.ఫిర్యాదు అందుకున్న పోలీసులు వెంటనే గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో అదే పార్టీకి చెందిన ఓ సీనియర్ నాయకుడి ఇంట్లో తోటరాజు ఉన్నట్లు పోలీస్ విచారణలో తేలింది. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.టికెట్ కోసం చివరి వరకూ ప్రయత్నించిన తోటరాజు, పార్టీ నిర్ణయంతో తీవ్ర నిరాశకు గురై ఈ తరహా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటన సుఖాంతం కావడంతో స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

## ఉచిత పశువైద్య శిబిరం కోనరావు

**పేటరూరల్, ప్రభాతవార్త:**

పశువులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి, పాడి రైతులకు మందులను పంపిణీ చేపట్టినట్లు మండల పశు వైద్యాధికారి డాక్టర్ సాహితీ తెలిపారు. మండలం లోని సుద్దాల గ్రామంలో తెలంగాణ పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధి నివారణ చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప పాడి పశువులలో వచ్చే గర్భకోశ వ్యాధుల వల్ల రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సరైన సమయంలో చికిత్స అందించడం వల్ల పాడి దిగుబడి పెరుగుతుందని సూచించారు. ఈ శిబిరంలో 20 పశువులకు గర్భకోశ పరీక్షలు నిర్వహించి, వ్యాధి లక్షణాలు ఉన్న పశువులకు అవసరమైన చికిత్స అందించమన్నారు. అనంతరం మందులను అందజేశామన్నారు.15 చిన్న



దూడలకు నట్టల మందు వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుంటెల్లి నాగరాజు, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి అభిలాష్, గోపాల మిత్ర సూపర్వైజర్ జవ్వాజి రాములు, గోపాలమిత్రులు కోలే శ్రీకాంత్, అబ్బసాని దినేష్, పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఏకలవ్య గురుకుల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

**సర్పంచ్ నరేష్ నాయక్ డిమాండ్**



**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**

మరి వడ్ల ఏకలవ్య గురుకుల పాఠశాల విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని భూక్య రెడ్డి తండా సర్పంచ్ నరేష్ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని ఏకలవ్య గురుకుల పాఠశాలను గిరిజన నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నరేష్ నాయక్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మరుగుదొడ్ల నిర్మాణం ఇప్పటికీ పూర్తి కాలేదని చేశారు. గత ఏడాది కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ పాఠశాల అభివృద్ధి పనుల కోసం రూ. 16 లక్షలు మంజూరు చేసి, శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఆరు నెలల్లో పూర్తి చేస్తామని హామీన, ఇంతవరకు పనులు పూర్తి కాలేదన్నారు. బాయ్స్ టాయిలెట్స్ కి వెళ్లాలంటే స్కూల్ బయట కు వేళ్లే ళ పరిస్థితి నెలకొందన్నారు. విద్యార్థినులకు హాస్టల్లో సరిపడా మరుగుదొడ్లు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణం కూడా నత్త నడకన సాగుతుందని, ఆరు ఏళ్ల గడుస్తున్నా పూర్తి కాకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తుంది అన్నారు. ఇప్పటికైనా అధికారులు పాఠశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. ఆయన వెంట బడి తండా సర్పంచ్ రామదాస్ నాయక్, గిరిజన నాయకులు మదన్ నాయక్, గంగాధర్, గోవిందు లు ఉన్నారు.

## బస్టాప్ ల వద్ద బస్సులు ఆపాలి

**బీబీనగర్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:**



మండలంలోని గూడూరు బస్టాప్ వద్ద బస్సులను ఆపడం లేదని, బస్సులను ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన సర్పంచ్ బింగి అలివేలు మంగా శ్రీనివాస్ పాలకవర్గం, నాయకులతో కలిసి సోమవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ విషయంపై స్పందించి బస్టాప్ ల వద్ద అన్ని బస్సులను ఆపాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నల్లగొండ జిల్లా రీజినల్ మేనేజర్ జనగాం ఉప్పల్ మేనేజర్లతో ఫోన్ లో మాట్లాడారు. బీబీనగర్, గూడూరు, పగిడిపల్లి, కొండమడుగు, ఎయిమ్స్ ఆస్పత్రి వద్ద అన్ని రకాల బస్సులను ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజల సౌకర్యం కోసం ఆర్టీసీ బస్సులను బస్ స్టాప్ ల వద్ద నిలుపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గడ్డం బాల్ రెడ్డి, ఉప సర్పంచ్ జానా సత్యనారాయణ, వార్డు సభ్యులు రామిడి కుమార్ రెడ్డి, అంకర్ల శ్రీనివాస్, దొనకొండ శ్రీరాములు, తలుపునూరి అశ్విని బాలరాజ్ గౌడ్, బింగి లావణ్య రమేష్, మాజీ ఉపసర్పంచ్ బోయపల్లి నరసింహారెడ్డి, అంకర్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.బ్రహ్మోత్సవాల గోడపత్రికల ఆవిష్కరణ...మండలంలోని గూడూరు గ్రామంలో గల శ్రీ ఉమామహేశ్వర ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం తృతీయ వార్షికోత్సవం సందర్భంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల గోడపత్రికలను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. చైర్మన్ గడ్డం కౌసల్య బాల్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు బోయపల్లి నరసింహారెడ్డి, అంకర్ల అశోక్, జాన సత్యనారాయణ ఉత్సవాలకు ఎమ్మెల్యేను ఆహ్వానించారు.

వేములవాడ వార్త

## బిజెపి అభ్యర్థులకు బీఫామ్ లు అందించిన బిజెపి నాయకులు

**వేములవాడ టౌన్ ప్రభాతవార్త**

:వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా బిజెపి అభ్యర్థుల బీఫామ్‌లను అధికారులకు అందజేశారు బిజెపి నాయకులు వేములవాడ నియోజక వర్గ ఇన్‌చార్జ్ చెన్నమనేని వికాస్ రావు, వేములవాడ బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మున్సిపల్ కార్యాలయంలో బీజేపీ అభ్యర్థులకు బీ-ఫారంలను అధికారికంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా నినాదాలు చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమన్వయంతో ముందుకు సాగుతున్నట్లు నాయకులు తెలిపారు.వేములవాడ పట్టణ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన అజెండా అని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ తో పాటు నాయకులు పాల్గొన్నారు

## మున్సిపల్ ఎన్నికలలో జనసేన అభ్యర్థులను గెలిపించండి

**వేములవాడ టౌన్, ప్రభాతవార్త:**

మున్సిపల్ ఎన్నికల లో భాగంగా జనసేనా పార్టీ తరుపున వేములవాడలో 28 స్థానాలకు 5 స్థానాలు జేనసేన పార్టీ పోటీ చేస్తుందని జనసేన పార్టీ జిల్లా ఎన్నికల ఇన్చార్జి పెంటల మహేష్ తెలిపారు..సోమవారం అభ్యర్థుల బి ఫాల్ లు అధికారులకు అందజేశారు.. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ప్రజలందరూ ఆలోచించి జనసేన పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు..ఈ కార్యక్రమంలో నేరెళ్ల నరేష్ గౌడ్, శ్రవణ్ కుమార్, మహమ్మద్ చాంద్, కొలగంటి చందు, అర్షత్, రాజకుమార్...పాల్గొనారు

## ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

**చందుర్తి ప్రభాతవార్త**



ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని దేవుని తాండ సర్పంచ్ మోహన్ అన్నారు. చందుర్తి మండలం దేవుని తండా గ్రామ పంచాయితీలో పరిధిలోని మైసమ్మ గుట్ట ప్రాంతంలో సోమవారం ఉపాధి హామీ పథకం లో ఖండిత కందకాల పనులను సర్పంచ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి, ఆమని ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

**ఈవో భవానీ శంకర్**

**యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని దేవస్థానం ఈవో భవానీ శంకర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఆయన యాదగిరికొండపై ఆలయ పరిసరాలు, ప్రసాదాల క్యూలైన్లు, ధర్మ దర్శన క్యూలైన్లు, ప్రత్యేక దర్శన క్యూలైన్లు, విష్ణు పుష్కరిణి పరిసరాలను పరిశీలించారు. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులతో మాట్లాడి, ధర్మ దర్శనానికి ఎంత సమయం పడుతోందో అడిగి తెలుసుకున్నారు. అలాగే క్యూలైన్లలో వేచి ఉండే సమయంపై భక్తుల నుంచి వివరాలు సేకరించారు.

## వ్యాధులపై అవగాహన పెంచుకోవాలి

రామగిరి ప్రభాతవా



గ్రామాలలో వ్యాధులపై అవగాహన పెంచుకోవాలని సర్పంచ్ పల్లె ప్రతిమా పివి రావు కోరారు. రత్నాపూర్ గ్రా వ ం ప ం చా య ం తీ కార్యాలయంలో సోమవారం గ్రామ హెల్త్, శానిటేషన్, న్యూట్రిషన్ కమిటీ సమావేశానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ప్రభుత్వ ఆసుపత్రి లో డెలివరీ, జనన సురక్ష యోజన పై అవశ్యకత కల్పించడం జరిగింది. కుష్టు వ్యాధి ,టిబి వ్యాధుల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాద్రపు.ప్రవల్లిక ప్రశాంత్, సెక్రటరీ గంగుల సంతోష్, వార్డ్ సభ్యులు పబ్బా స్రవంతి వెంకటేష్, కెక్కర్ల ఉష అశోక్, జక్కుల పద్మ చందన్,కారోబార్ కొండపర్తి శ్రీనివాస్, హెల్త్ సూపర్వైజర్ కె. పుష్పావతి, ఎం.ఎల్.హెచ్.పి కర్రవుల నవ్య శ్రీ,ఏఎన్ఎం మన్నాల రాణి,ఆశా వర్కర్లు మేడ. స్వరూప పంజా శాంతా, గడ్డం సునీత పాల్గొన్నారు.

## ఆరుగురు అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరణ

మంథని ప్రభాతవార్త ;

మంథని మున్సిపల్ పోరులో నామినేషన్ ఉపసంహరణ తొలి రోజు 6గురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉప సంహరించుకున్నారు. వీరిలో 2వ వార్డు నుండి ఆరేపల్లి తిరుమల, 3వ వార్డు నుండి ఆరేపల్లి తిరుమల, 4వ వార్డు నుండి కొండ సరిత, 6వ వార్డు నుండి మబ్బు మల్లక్క, 8వ వార్డు నుండి ఇప్ప శోభ, 11వ వార్డు నుండి పుప్పాల భాగ్యలక్ష్మి తమ నామినేషన్ ఉప సంహరించుకున్నారని మున్సిపల్ కమిషనర్ మనోహర్ తెలిపారు.

## బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడించిన ఆర్.జి3 జి.ఎం

రామగిరి ప్రభాతవార్త



జనవరి నెల బొగ్గు ఉత్పత్తి రవాణా వివరాలను రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ జనవరి నెలలో రామగుండం3 ఏరియాకు నిర్దేశించిన 6.00 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 3.79 లక్షల టన్నులు అనగా 63 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, కంపనీ డిపార్ట్మెంట్ షావల్స్ కు నిర్దేశించిన 12.50 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను, 14.21 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 114 శాతం ఓ.బి (మట్టి) వెలికి తీయడం జరిగిందని, అలాగే ఆఫ్ లోడింగ్ కు నిర్దేశించిన 48 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 16.26 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి వెలికి తీసి 34 శాతం సాధించిందని, అదేవిధంగా 6.06 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనులవారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ జనవరి నెలలో ఓ.సి.పి1 గనికి నిర్దేశించిన 3.20 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 1.30 లక్షల టన్నులు అనగా 41 శాతం, ఓ.సి.పి2 గనికి నిర్దేశించిన 2.80 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 2.49 లక్షల టన్నులు అనగా 89 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. భవిషత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా కొద్ది రోజులు మాత్రమే ఉన్నాయని, ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు

## సి.యం కప్ పోటీల్లో గుంజపడుగు విద్యార్థుల విజయం

మంథని రూరల్ ప్రభాతవార్త ;



మంథనిలో పట్టణంలో నిర్వహిస్తున్న సి.యం కప్ క్రీడా పోటీల్లో గుంజపడుగు విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. సోమవారం బాలుర విభాగంలో కబడ్డీ, ఖోఖో, వాలిబాల్ లలో మొదటి బహుమతులు, బాలికల విభాగంలో ఖోఖో లో మొదటి బహుమతి,కబడ్డీ,వాలి బాల్ లో ద్వితీయ బహుమతులు సాధించారు. క్రీడ పోటీల్లో నిర్వహించిన అన్ని క్రీడలలో బహుమతి పొందిన మండలంలో అత్యుత్తమ ప్రతిభ ను గుంజపడుగు పాఠశాల విద్యార్థులు కనబరిచారు. వీరికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు సమ్మయ్య తో పాటు ఉపాధ్యాయులను ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

## త్రాగునీటి ఎద్దడి నివారణ పై ప్రత్యేక చర్యలు



రామగిరి ప్రభాతవార్తా

మగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో సోమవారం త్రాగునీటి ఎద్దడి నివారణ పై ప్రత్యేక చర్యలు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో బద్రి శైలజ రాణి అన్నారు. సోమవారం రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో ఎంపీడీవో బద్రి శైలజ రాణి, సర్పంచ్ పల్లె ప్రతిమా పివి రావు లు కలిసి గ్రామంలో త్రాగు నీటి ఎద్దడి పై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. రాంనగర్ లో పోచమ్మ టెంపుల్ నుండి సులభ్ కాంప్లెక్స్ వరకు నిర్మించుకున్న నిరుపేద గుడిసెలలో పైప్ లైన్ వేయాలని సర్పంచ్ కోరారు. నిధులు మంజూరయ్యాయని ప్రొసీడింగ్ రాగానే పనులు ప్రారంభించుకోవాలని ఎంపీడీవో సూచించారు ముఖ్యంగా మిషన్ భగీరథ బోర్ వేల్ లు, ఓపెన్ వెల్ ల నిర్వహణ సరిగ్గా ఉండాలని ఎంపీడీవో అన్నారు ముఖ్యంగా పంప్ ఆపరేటర్లు విధినిర్వహణలో సరిగ్గా పనిచేయాలని అప్పుడు నీటి ఎద్దడి నివారణ తక్కువవుతుందని అన్నారు. ఈమె వెంట ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మర్రి శృతి ఉపసర్పంచ్ బాద్రపు ప్రవళిక ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపోటములు సహజం

రామగిరి ప్రభాతవార్త



క్రీడల్లో గెలుపోటములు సహజమని, గెలుపునకు ఓటమి నాంది అని ఈ రెండిటిని సమానంగా స్వీకరించి, క్రీడా స్ఫూర్తితో ముందుకెళ్లాలని ఎంపీడీవో బద్రి శైలజ రాణి, ఎస్సై టి. శ్రీనివాస్ అన్నారు. రెండో విడత సీఎం కప్ మండల స్థాయి క్రీడల బహుమతి ప్రధాన మహోత్సవ కార్యక్రమం మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం జరగగా వీరిరువురు ముఖ్యఅతిథిగా హాజరై గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శైలజ రాణి, ఎస్సై టి. శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలను దినచర్యలో భాగం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు, యువకులకు క్రీడలకు కావాల్సిన సౌకర్యాలు, సంబంధిత శిక్షకులు నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి, యూట్యూబ్ లాంటివి ఉన్న, ఆటలపై ఆసక్తి చూపకపోవడం బాధాకరమన్నారు. ఆటలతో ఆరోగ్యం సిద్ధిస్తుందని, క్రమశిక్షణ అలవరుతుందని, స్నేహభావం పెరుగుతుందని, నాయకత్వ లక్షణాలు వస్తాయని, ఎలాంటి ఒడిదుడుకులైన ఎదుర్కొంటారన్నారు. ఎంత తెలివి ఉన్న, మంచి పెద్ద హోదా ఉన్న ఆరోగ్యంగా లేనప్పుడు సక్రమంగా రాణించలేరన్నారు. రాబోయే నియోజకవర్గ, జిల్లాస్థాయిలో రాణించి రామగిరి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. సీఎం కప్ మండల ఇన్చార్జి సతీష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో సూపరింటెండ్ దేవరకొండ ఉమేష్, జేఎన్టీయూ పీడీలు, పింగిలి కృష్ణారెడ్డి, జి, సునీల్ కుమార్, పిఈటి వల్లంబట్ల శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ ఎండి షరీఫ్, కార్యదర్శులు వేణు, రత్నాకర్, కిరణ్ పాల్గొన్నారు.

## అధిష్టానం మదిలో ఉన్నది ఎవరో

### తేలేది నేడే 107 మంది అభ్యర్థుల్లో బరిలో నిలిచేది ఎందరు

మంథని ప్రభాతవార్త ;

మంథని మున్సిపాలిటీలో 13 వార్డులకు గాను 101 మంది అభ్యర్థులు తమ నామినేషన్ దాఖలు చేయగా నేడు నామినేషన్లు ఉపసంహరణ చివరి రోజు ఎంతమంది రంగంలో ఉంటారు ఎంతమంది ఉపసంహరించు కుంటారోనని జోరుగా చర్చ సాగుతుంది. 13 వార్డుల కు గాను 5 వార్డు 11వ వార్డు 3వ వార్డు 13వ వార్డు, 9వ వార్డులో అధికంగా నామినేషన్ దాఖలు అయ్యాయి అతి తక్కువగా 4వ వార్డ్ 2వ వార్డులో దాఖలు అయ్యాయి. అత్యధికంగా నామినేషన్లు దాఖలు కావడంతో ఎంతమంది బరిలో ఉంటారో ఎంతోమంది ఉప సంహరించుకుంటారో తెలియని పరిస్థితి ఉంది. ఎక్కువమంది అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ నుండే రంగంలో ఉన్నారు అధిష్టానం ఎవరికి టికెట్ ఇస్తుందో మిగిలినవారు ఉపసంహరించుకోవాలని అధిష్టానం నుండి ఆదేశాలు ఉండటంతో అధిష్టానం టికెట్ ఎవరికి దక్కుతుందోనని ఆశాభావంతో అభ్యర్థులు ఉన్నారు. కాగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం టికెట్ దక్కించుకుంటే కౌన్సిలర్ అయినట్టే అని భావిస్తున్నారు ఇలాంటి పరిస్థితుల్లో అధిష్టానం మదిలో ఎవరున్నారో తేలాలంటే నేటి మధ్యాహ్నం వరకు వేచి చూడాల్సిందే.

# మంథని వార్త



## ముత్తారం గ్రామ కాంగ్రెస్ కమిటీ నియామకం



ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం గ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖ నూతన కమిటీని సోమవారం నియమించారు. ఈ నియామకాలను జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గాదం శ్రీనివాస్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు అల్లం కుమారస్వామి, ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడిగా కోల విజయ్ సంయుక్తంగా ప్రకటించారు. గ్రామ ఉపాధ్యక్షులుగా అమ్ము పెద్ద రవి, బాలసాని రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా అమ్ము వెంకటస్వామి, బీసీ సెల్ అధ్యక్షుడిగా జక్కుల రమేష్, సహాయక కోశాధికారిగా గుడి రాములు, కిసాన్ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా రాపెల్లి సురేందర్‌లను నియమించినట్లు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గం అంకితభావంతో పనిచేయాలని నాయకులు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబుకు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబులకు గ్రామ కమిటీలో నియమితులైన వారు కతజ్ఞతలు తెలిపారు.

## ముమ్మరంగా మురుగు కాలువల పూడిక తీత పనులు

ముత్తారం, ప్రభాతవార్త:



ఖమ్మంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని 6వ వార్డులో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా కొనసాగు తున్నాయి. ఎన్నో రోజులుగా పూడిక పేరుకుపోయిన మురుగు కాలువను సోమవారం గ్రామ సర్పంచ్ నక్కా రాజేశ్వరి రాజయ్య, 6వ వార్డు మెంబర్ వేల్పుల మనీశ్వరి శ్రీశైలం ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి శుభ్రం చేయించారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్తను, పూడికను తొలగించి మురుగు నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు చేపట్టారు. గ్రామంలో అంటువ్యాధులు ప్రబలకుండా ఉండాలనే ఉద్దేశంతో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఈ పనులను పూర్తి చేయించడం పట్ల 6వ వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, సర్పంచ్, వార్డు మెంబర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నట్టల నివారణ మందుల పంపిణీ వార్తకు రెస్పాన్స్ :

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలంలోని మూగజీవాల మృత్యుఘోషపై వెలువడిన కథనం అధికారుల్లో కదలిక తెచ్చింది. గొర్రెల కాపరుల కష్టాలపై వచ్చిన వార్తకు పశువైద్య శాఖ యుద్ధప్రతిపాదికన స్పందించింది. వార్త జాతీయ దినపత్రికలో 02.02.2026న "ముత్తారంలో "గొర్రె గోస... వింత వ్యాధులతో మూగజీవాల మృత్యు ఘోష" అనే వార్త కథనాన్ని ప్రచూరించడం జరిగింది. దీంతో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలతో సోమవారం ముత్తారం మండల ఇన్‌ఛార్జి పశువైద్యాధికారిని కల్యాణి ఆధ్వర్యంలో పశువైద్యాధికారుల బృందం మండలంలోని సీతంపేట, శుక్రవారంపల్లి, ఖమ్మంపల్లి గ్రామాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. గొర్రెలకు సోకిన వింత వ్యాధులపై ఆరా తీస్తూ, అక్కడికక్కడే మూగజీవాలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వ్యాధుల బారి నుండి గొర్రెలను కాపాడేందుకు గాను గొర్రెల కాపరులకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఇన్‌ఛార్జ్ పాలన వల్ల వైద్యం అందడం లేదన్న విమర్శల నేపథ్యంలో, అధికారులు స్వయంగా గ్రామాలకు వచ్చి చికిత్స అందించడం పట్ల కాపరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సీతంపేట, శుక్రవారంపల్లి, ఖమ్మంపల్లి గ్రామాల్లో గొర్రెల మరణాలను అరికట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, కాపరులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు భరోసా ఇచ్చారు. సమస్యపై కథనాన్ని ప్రచూరించిన "వార్త జాతీయ దినపత్రిక్తకు, వెంటనే స్పందించిన అధికారులకు గొర్రెల యజమానులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మిత్ర తీర్థాల సుధాకర్, సిబ్బంది తదితరులున్నారు.

## అంగరంగ వైభవంగా బుగ్గారం పోచమ్మల జాతర రథోత్సవం

బుగ్గారం ప్రభాతవార్త

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో సోమవారం శ్రీ ముత్యాల పోచమ్మ నల్ల పోచమ్మ ల జాతర రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. తండోప తండాలుగా భక్త జనం వివిధ జిల్లాల నుండి, అంతర్ రాష్ట్రాల నుండి వేలాదిగా తరలి వచ్చారు. ఆలయ కమిటి చైర్మన్ మసర్తి నర్సయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ జాతరకు భారీగా ఏర్పాట్లు చేశారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. దావతోళ్ల విన్యాసాలు, ఒగ్గు కళాకారులు, డప్పు కళాకారులు నిర్వహించిన నృత్యాలు, కళాప్రదర్శనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆలయ కమిటి చైర్మన్ మసర్తి నర్సయ్య తనయుడు నరేష్ దంపతులు శ్రీ ముత్యాల పోచమ్మ నల్ల పోచమ్మ లకు ప్రత్యేకంగా వండిన బోనాలను ఊరేగింపుగా తీసుకు వెళ్ళి అమ్మవార్లకు నైవేద్యంగా సమర్పించారు. దావతోళ్లు రంగు రంగుల పిండితో వేసిన ముగ్గులు (పట్టు ), అన్నంతో ఏర్పాటు చేసిన దిష్టి కుంభం, ప్రకృతి పరమైన పూలతో నిర్వహించిన రథం యొక్క అలంకరణ భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జాతరకు విచ్చేసిన భక్త జనం, ప్రత్యేకంగా సుదూర ప్రాంతాల నుండి పోచమ్మ తల్లుల జాతర కోసం మాత్రమే తరలి వచ్చిన భక్త జనం అమ్మవార్లను దర్శించుకొని వారి వారి మొక్కలు తీర్చుకున్నారు. కట్న కానుకలు సమర్పించి వారి భక్తిని చాటు కున్నారు. బుగ్గారం ఎస్సై జి. సతీష్ పర్యవేక్షణలో ప్రత్యేక పోలీస్ బలగాలు, పోలీస్ సిబ్బంది తగిన చర్యలు తీసుకొని బందోబస్తు నిర్వహించారు. భక్తుల వాహనాలను ప్రత్యేక



స్థలాలలో పార్కింగ్ చేయించి ట్రాపిక్ ఇబ్బందులను నియత్రించారు. హమాలి సంఘం వారు, ఆలయాల కమిటి సభ్యులు, కార్యవర్గం ప్రత్యేక కృషి సలిపినారు. ఉచిత సేవలను అందజేసి రుచి శుచి కరమైన వంటకాలు చేసి కూరగాయల భోజనాలతో అన్నదానం చాలా గొప్పగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ నక్క రాజవ్వ రాజయ్య, ఉప సర్పంచ్ జంగ లావణ్య శ్రీనివాస్ లతో పాటు పాలక వర్గం వార్డ్ సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నేతలు, తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, కాంగ్రెస్, టిడిపి, డీఎస్పీ మండల పార్టీల అధ్యక్షులు వేముల సుభాష్, పెద్దనవేని రాగన్న, దూడ పోచ రాజయ్య, మాజీ సర్పంచ్ లు మసర్తి రాజారెడ్డి, లక్ష్మి ృ, మూల సుమలత శ్రీనివాస్, నాయకులు శంకర్, రాజన్న, సత్తన్న, మల్లయ్యా, మల్లేశం, పోచమల్లు తదితరులతో పాటు వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించు కున్నారు. భక్తులు, మహిళలు స్వయంగా అమ్మవార్ల రథాన్ని లాగి వారి భక్తిని చాటుకున్నారు.

# ధర్మపురి వార్త

## ఇరువురు అభ్యర్థులు నామినేషన్ల ఉపసంహరణ

.ధర్మపురి, ప్రభాతవార్త.

ధర్మపురి మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులలో ఇరువురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు.ఇట్టి ఎన్నికల కోసం 73 మంది అభ్యర్థులు 113 నామినేషన్లను దాఖలు చేయగా, ఇరువురు అభ్యర్థులు సోమవారం నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. 13 వ వార్డు నుండి ఆకుల మోనిక, 15 వ వార్డు నుండి ముత్తినేని లక్ష్మణ్ లు స్వచ్ఛందంగా తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు.

## విద్యలో దినదినాభివృద్ధి ఉన్నత శిఖరాలకు చేర్చుతుంది-

### వ్యక్తిత్వ వికాస నిపుణులు కెప్టెన్ డా. లయన్ బుర్ర మధుసూదన్ రెడ్డి

గొల్లపల్లి, ప్రభాతవార్త

:విద్యార్థులు విద్యలో చూపించే దినదినాభివృద్ధి వారు ఎంచుకున్న లక్ష్యాలను సాధించడానికి దోహదపడుతుందని వ్యక్తిత్వ వికాస నిపుణులు కెప్టెన్ డాక్టర్ లయన్ బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు.గొల్లపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్లో సోమవారం లయన్స్ క్లబ్ గొల్లపల్లి, లీడ్ ఇండియా ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన వ్యక్తిత్వ వికాస కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థుల్లో ప్రేరణ కలిగించేలా మాట్లాడారు.విద్యార్థులు చెడు అలవాట్లను త్వరగా గ్రహిస్తారని, వాటికి దూరంగా ఉండి ప్రతిరోజూ లక్ష ్య సాధన దిశగా కృషి చేయాలని సూచించారు. రోజులోని 24 గంటల్లో పాఠశాల, నిద్ర అనంతరం మిగిలే సమయాన్ని విద్య కోసం సమర్థంగా వినియోగించినవారే ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారన్నారు.విద్యార్థి తనను తాను తెలుసుకొని అలసత్వం, సోమరితనం వంటి చెడు లక్షణాలను దూరం చేసుకున్నప్పుడే విజయాలు తనవైపు వస్తాయని చెప్పారు. ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు మరో ఆరు సంవత్సరాల్లో తమ లక్ష్యాలను




సాధించి సమాజంలో గౌరవప్రదమైన స్థానంలో నిలవాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ కృష్ణసాగర్ రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల్లో పరీక్షల పట్ల భయం సహజమని, ఆ భయాన్ని దూరం చేసి చదివినదాన్ని ధైర్యంగా పరీక్షల్లో రాయాలని సూచించారు. పదవ తరగతి కేవలం ఉన్నత చదువులకు ఒక మెట్టు మాత్రమేనని, మార్కులకే పరిమితం కాకుండా ప్రాక్టీస్ ద్వారా విద్యను అభ్యసించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో లీడ్ ఇండియా ట్రైనింగ్ మేనేజర్ తాడూరి శ్రీనివాస్, జీఎల్టీ కోఆర్డినేటర్ లయన్ ఇనుగుర్తి రమేష్, లయన్ అంజనా రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుంకరి రవి, గొల్లపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు ముస్కు కరుణాకర్ రెడ్డి, కార్యదర్శి సాయిని నరహరి, సభ్యులు తాడూరి సత్యం, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వెంకటేశ్వరుని రథోత్సవము

వెల్గటూర్ ప్రభాతవార్త



: వెల్గటూర్ మండలం స్తంభంపల్లి గ్రామ శివారులోని గుట్టపై స్వయంభుగా వెలసి భక్తుల కోర్కెలు తీరుస్తూ భక్తుల ఆదరణ పొందుతున్న వెంకటేశ్వరుని రథోత్సవం సోమవారం వైభవంగా జరిగింది ,ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్ని వసతులను ఏర్పాటు చేశారు స్వామి వార్లను దర్శించుకోవడానికి ఉదయం నుండే భక్తులు పోటెత్తారు, గుట్ట పైనున్న ఉత్సవమూర్తులను వేద మంత్రాలతో రథంపై కూర్చుండబెట్టి ఊరేగించారు, స్వామివార్లను దర్శించుకునేందుకు చుట్టు గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరైనారు ,ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ భూసెల్లి రాజయ్య ,ఆలయ కమిటీ చైర్మన్ చింతల రాజయ్య ,ఆలయ ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

గొల్లపల్లి, ప్రభాతవార్త



:మండలంలోని అగ్గిమల్ల గ్రామానికి చెందిన పద్మశాలి సంఘ సభ్యురాలు భోగ మంజుల ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో వారి కుటుంబ సభ్యులకు అగ్గిమల్ల పద్మశాలి సేవా సంఘం సభ్యులు ఆర్థిక సహాయంగా 5 వేల రూపాయలను అందజేశారు.సంఘ సభ్యులంతా సంఘీభావంతో ముందుకు వచ్చి మానవీయతను చాటుకుంటూ ఈ సహాయాన్ని అందించడం అభినందనీయమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యం చెప్పారు. ఆపదలో సమయంలో ఆర్థిక చేయూత అందించడం ప్రతి ఒక్కరి కర్తవ్యంగా భావించి ఈ సహాయం అందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు గూడూరి లక్ష్మీ ృకాన్నత, ప్రధాన కార్యదర్శి ఎన్నం అశోక్, కోశాధికారి ఎనగందుల రాజేశం, గౌరవ అధ్యక్షులు గూడూరి లవన్ కుమార్, ఉపాధ్యక్షులు ఎనగందుల రాములు, అధికార ప్రతినిధి గూడ లక్ష్మీ ృనారాయణ, మాచర్ల సాయి తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులకు బీ-ఫామ్‌లు అందజేసిన ఎమ్మెల్యే మందుల సామేల్

గుండాల( మోత్కూర్ )ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:

మోత్కూర్ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల వ్యూహాన్ని మరింత పదునెక్కిస్తోంది. ఈ క్రమంలో మోత్కూర్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులకు అధికారికంగా బీ-ఫామ్‌లను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అందజేశారు. బీఫాం లు అందుకున్న వారిలోకాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులు1వ వార్డు పల్లెర్ల వెంకన్న, 2వ వార్డు కూరెళ్ల ప్రమీలరాములు, 3వ వార్డు సుల్తాన్ మనోజ్‌కుమార్,4వ వార్డు కస్తూరి జ్యోతి, 5వ వార్డు మొగుళ్ల స్వాతి (సీపీఐ),6వ వార్డు గడ్డం స్వప్న సోమనర్సయ్య,7వ వార్డు గనగాని శైలజ నర్సింహ, 8వ వార్డు పన్నాల శ్రీవిద్యశ్రీనివాస్‌రెడ్డి,9వ వార్డు బీసు శ్రీకాంత్,10వ వార్డు వర్రె మహేందర్, 11వ వార్డు కారుపోతుల వెంకన్న,12వ వార్డు మెంట రమణనగేష్ ఉన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడుతూ, మోత్కూర్ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలంటే కాంగ్రెస్ పార్టీ విజయం అత్యంత అవసరమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు, సంక్షేమ పథకాలు ప్రజల మద్దతును గణనీయంగా పెంచాయని అన్నారు.మోత్కూర్ పట్టణంలో తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధిదీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్తుందని తెలిపారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రతి వార్డులో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష ్యంగా కార్యకర్తలుఎమ్మెల్యే హితవు పలికారు. మున్సిపాలిటీ ఎన్నికలు పార్టీ భవిష్యత్తుకు సంఖ్యలో పాల్గొన్నారు.

## నృసింహాలయ ఆదాయం రూ.3.50 లక్షలు.

ధర్మపురి,ప్రభాతవార్త

ధర్మపురి శ్రీ లక్ష్మీ ృనరసింహస్వామి దేవస్థాన ఆదాయం సోమవారం రూ.3,50,562 సమకూరినట్లు దేవస్థానం ఈవో శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు టికెట్ల ద్వారా రూ.2,11,974, ప్రసాదాల ద్వారా రూ.1,00,350,అన్నదానం ద్వారా రూ.38,238 లభించినట్లు ఈ ఓ తెలిపారు.

## పాతగుట్టలో వైభవంగా మహా పూర్ణాహుతి, చక్రస్నానం

యాదాద్రి భువనగిరి బ్యూరో: ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ృనరసింహస్వామి దేవస్థానం ఆధీనంలోని పాతగుట్టలో గత ఆరు రోజులుగా నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం మహా వైభవంగా ముగిశాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన మహా పూర్ణాహుతి, శ్రీ చక్రస్నానం కార్యక్రమాలను ఆలయ అర్చకులు భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారు.గత నాలుగు రోజులుగా లక్ష్మీ ృనరసింహ మూలమంత్రంతో సాగిన హవన కార్యనిర్వహించారు.అలాగే ఆలయ అర్చకులు, అధికారులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ వసంతోత్సవాన్ని ఉల్లాసంగా జరుపుకున్నారు.

# ఎన్నికల మార్గదర్శకాలు కచ్చితంగా పాటించాలి

## ప్రతి ఒక్కరూ ఎన్నికల విధులను అప్రమత్తంగా ఉండాలి
## మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపికకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి
## సమస్యాత్మక ప్రాంతాలలో ఎక్కువ పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయాలి
## రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు.సోమవారం హైదరాబాద్ నుండి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపికలో ఎక్స్ ఆఫీషియో సభ్యులు ఓటు హక్కు వినియోగం తదితర అంశాలపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.జగిత్యాల కలెక్టరేట్ నుండి జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్ తో కలిసి పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ**

ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని, ఎక్కడ చిన్నపాటి లోపాలకు కూడా అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలకు భంగం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పూర్తిగా అమలులో ఉండాలని, నిబంధనల ఉల్లంఘనలకు తావు లేకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా కౌన్సిలర్లకు, ఎక్స్ ఆఫీషియో సభ్యులకు ముందుగానే సమాచారం అందించాలని, పోలింగ్, లెక్కింపు, ఫలితాల ప్రకటన వరకు ప్రతి దశను క్షుణ్ణంగా పర్యవేక్షి ంచాలని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులకు సూచించారు.పరోక్ష విధానం ద్వారా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సమయంలో పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, ఎమ్మెల్సీలు, రాజ్య సభ సభ్యులు ఎక్స్ అఫిషియో హోదాలో ఏదో ఒక మున్సిపాలిటీని ఎంచుకొని ఆప్షన్ ఇచ్చుకోవాల్సి ఉంటుందని తెలిపారు. సెక్షన్ 5, 20 ప్రకారం ఎవరైనా ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్సీలు తాము ఎన్నికైన 30 రోజుల్లోపు ఏదో ఒక మున్సిపాలిటీకి ప్రాతినిధ్యం వహించేందుకు ఆప్షన్ ఇచ్చి ఉండాలని, అలా కాకుండా ఇంతవరకు ఆప్షన్ ఇవ్వని పక్షంలో నిబంధన ప్రకారం మున్సిపల్ ఎన్నికలు అయిన 30 రోజుల్లో ఆప్షన్ ను సంబంధిత మున్సిపల్ కమిషనర్ కు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. దీనికొరకు ఫిబ్రవరి, 11 నుండి 14వ తేదీ లోపు నోటీస్ జారి చేసి ప్రజాప్రతినిధుల నుండి ఆప్షన్ తీసుకోవాలని సూచించారు

**.జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ**

జిల్లాలోని 5 మున్సిపాలిటీలకు సంబంధించి రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.ఎన్నికల షెడ్యూల్ ప్రకారం తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పోలింగ్, కౌంటింగ్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సమయాల్లో ఎన్నికల నిబంధనల మేరకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని అందుకు అన్నిరకాల ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. జిల్లాకు సంబంధించిన ప్రజాప్రతినిధులకు ఎన్నికల నిబంధనల మేరకు ఫిబ్రవరి, 11 నుండి 14వ తేదీలోపు నోటీసులు జారీ చేసి ఆప్షన్ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా పూర్తయ్యేల అన్ని రకాల ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.





# ఘనంగా శ్రీ బీర్పూర్ లక్ష్మీనరసింహస్వామి పర్వేట ఉత్సవం....

## వేటకు వెళ్లిన ఉగ్ర నరసింహుడు.

*.ప్రభాతవార్త బీర్పూర్:*

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్షి ్మనరసింహస్వామి వారి క్షేత్రంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం రోజు స్వామివారి పర్వేట ఉత్సవం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రాంతంలో ఎక్కడ లేని విధంగా బీర్పూర్ శ్రీ లక్షి ్మనరసింహస్వామి క్షేత్రంలో పర్వేట ఉత్సవం స్వామి వారు వేటకు వెళ్లడం వేట కార్యక్రమం నిర్వహించడం అత్యంత వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.పురాతన కాలంలో స్వామివారు వేటకు వెళ్లే క్రమంలో కొండ ప్రాంతాలలో తిరుగుతున్న సమయంలో చెంచులక్షి ్మని చూడటం జరుగుతుందని, చెంచులక్షి ్మని వివాహమాడాలని నిర్ణయించుకొని వెళ్లడంతో చెంచు జాతి పెద్దలు స్వామివారిని మాములు మనిషిగా అనుకొని కొన్ని షరతులు పెట్టడం జరుగుతుందట. వచ్చినవారు సాక్షాత్తు నరసింహస్వామి వారు కాదని సాధారణ మానవుడని వారి ఆచారం ప్రకారం స్వామివారికి కొన్ని షరతులు పెడతారు.షరతుల ప్రకారం స్వామివారు చెట్లు ఎక్కాలి, గుట్టలు ఎక్కాలి, పులిని వేటాడి సంహరించాలి. షరతులు నెగ్గితేనే చెంచులక్షి ్మ వివాహ మార్గానికి అర్హులని ఆదేశిస్తారు. వారి షరతుల ప్రకారం పులిని వేటాడి సంహరించి చెంచులక్షి ్మని వివాహమాడతారు. వారి సంప్రదాయ పద్ధతిలో వివాహం చేసుకొని స్వామివారు గుట్టపైకి రావటం జరుగుతుంది. అప్పటినుండి స్వామివారిని ఆదిలక్షి ్మ చెంచులక్షి ్మ సమేత నరసింహ స్వామి గా ఉంటారు.వివాహం చేసుకునేందుకు షరతులలో భాగంగా చెట్టు పైనున్న తేనెను తీసుకొని రావటం, అత్యంత లోతులో ఉన్న చేపను వేటాడటం, క్రూర మృగాలను వేటాడటం, పులిని సంహరించడం, వేటాడటం అందులో భాగాలు. ఆనాటి నుంచి వస్తున్న వేట కార్యక్రమాన్ని ఆనవాయితీగా స్వామి వారి బ్రహ్మోత్సవాలలో ఈ స్వామివారి వేట కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు వోద్దిపర్తి సంతోష్ ఆచార్యులు, చిన్న సంతోష్ ఆచార్యులు, మధు కుమార్ ఆచార్యులు, సంజయ్ కుమార్ ఆచార్యులు, హేమంత్ ఆచార్యులు ఆధ్వర్యంలో కన్నుల పండుగగా అత్యంత వైభవంగా నిత్య శోభగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాస్, బీర్పూర్ గ్రామ సర్పంచ్ ఎలమట్ల హరీష్, ఉప సర్పంచ్ జితేందర్,రెనవేషన్ కమిటీ చైర్మన్ చీర్నేని శ్రీనివాస్ మరియు సభ్యులు యశోద రమేష్, చల్లా లక్ష ్మణ్, ద్యావనపెల్లి జగన్మోహన్, చెక్కపల్లి సత్యం, ఎనగంటి సతీష్, శెట్పల్లి సత్యనారాయణ, చెన్న గంగాధర్, దేవస్థానం జూనియర్ అసిస్టెంట్ రాఘు, మరియు ఆలయ సిబ్బంది, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈరోజు శ్రీ లక్షి ్మనరసింహ ఆలయంలో జరగబోయే కార్యక్రమాలు: వన మహోత్సవం కార్యక్రమం. స్వామి వారు మధ్యాహ్నం మూడు గంటలకు వనవిహారానికి వెళ్ళటం, చెంచులక్షి ్మని వివాహమాడి గుట్ట పైకి రావడం జరుగుతుంది.



# ప్రైవేట్ హాస్పిటల్స్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

## అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ స్ బి రాజ గౌడ్

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

ప్రైవేట్ హాస్పిటల్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ పేర్కొన్నారుజిల్లా కలెక్టర్ లో గల అదనప కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ , క్లినికల్



ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ 2010 యొక్క జిల్లా స్థాయి సమావేశం సోమవారం అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ మీ రాజా గౌడ్ నిర్వహించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ బి రాజగౌడ్ మాట్లాడుతూ ప్రైవేట్ హాస్పిటల్స్ కచ్చితంగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకోవడం కంపల్సరీ అని, రిజిస్ట్రేషన్ సమయంలో పొందుపరిచిన డాక్టర్స్, పారామెడికల్ స్టాఫ్ మాత్రమే సేవలు అందించాలని ఎవరైనా వెళ్ళిపోయిన కానీ కొత్తగా చేరినచో డాక్టర్లను గాని స్టాప్ ను గాని ఆడ్ చేసి ఎప్పటికప్పుడు అప్డేట్ చేయించుకోవాలని, చట్టంలో పొందుపరిచిన అంశాలను అన్ని దవాఖానాలు పాటించాలని తెలిపారుజిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత మాట్లాడుతూ.. ప్రైవేట్ హాస్పిటల్స్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు ప్రోగ్రాం ఆఫీసర్స్ కు డివిజన్ల వారిగా కొన్ని హాస్పిటల్స్ కేటాయించి ఎల్లప్పుడూ వారిని తనిఖీ చేయవలసిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. .. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి స్పెషల్ బ్రాంచ్ వెంకటరమణ, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ పర్యవేక్షకులు కుతుబుద్దీన్, హెల్త్ ఎడ్యుకేటర్ తరాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే

*కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:*



కరీంనగర్ లో జరిగిన అభివృద్ధి అంతా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరిగిందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.సోమవారం నగరంలో బీజేపీ పార్టీ అభ్యర్థుల తరుపున ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే మరిన్ని నిధులు తెచ్చే బాధ్యత తనేదేనన్నారు. మున్సిపల్ ఎన్నికలు అయిపోగానే ఇంటి పన్ను పెంపుకు కాంగ్రెస్ పార్టీ ప్రణాళిక రూపొందిస్తుందని విమర్శించారు. గ్యారంటీలను అమలు చేయని కాంగ్రెస్ కు ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. రెండేళ్లలో మున్సిపాలిటీలు, కరీంనగర్ కార్పొరేషన్ కు నయాపైసా ఇయ్యలేదని అన్నారు.కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో లేని బీఆర్ఎస్ పార్టీ పైసలు ఎక్కడి నుండి తెస్తుందని, పొరపాటున బీఆర్ఎస్ గెలిస్తే, కమీషన్ల కోసం కేంద్ర నిధులను దారి మళ్లిస్తుందన్నారు. ప్రచారంలో కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# మంథని మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్ పార్టీ

**మంథని ప్రభాతవార్త ;**

రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు నియోజకవర్గ కేంద్రమైన మంథని మున్సిపల్ పీఠాన్ని ఎట్టి పరిస్థితుల్లో కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకత్వం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తుంది. మంథని మేజర్ గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా మారిన అనంతరం తొలిసారి జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ విజయం సాధించింది 13 స్థానాలకు గాను కేవలం రెండు స్థానాలకు కాంగ్రెస్ పార్టీ పరిమితమైంది. అనంతరం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మంథని మున్సిపల్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ అవిశ్వాసం ద్వారా చేజిక్కించుకుంది. టిఆర్ఎస్ పార్టీ నుండి ఏడుగురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో మున్సిపల్ పీఠం పైన కాంగ్రెస్ జెండా ఎగిరింది. కాగా రెండవ సారి జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న నేపథ్యంలో మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు రాష్ట్ర




ప్రభుత్వంలో కీలకంగా ఉంటూ ఐటీ మంత్రి గా ఉన్న నేపథ్యంలో మంథని మున్సిపల్ స్థానం ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ చేజిక్కించుకోవాలని కాంగ్రెస్ శ్రేణులకు అధిష్టానం నుండి స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో 13 వార్డుల గాను అభ్యర్థులను ఆచితూచి నిర్ణయించి బీఫాములు అధిష్టానం అందిస్తుంది. 13 స్థానాలకు 13 స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునే విధంగా ప్రణాళిక తయారు చేస్తున్నారు. మంత్రి శ్రీధర్ బాబు సొంత నియోజకవర్గ కేంద్రంగా ఉన్న మంథనిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురుతనే రానున్న రోజుల్లో మంథని పట్టణం లో అభివృద్ధి సాధ్యమని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ అధిష్టానం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. గతంలో లాగా కాకుండా ఈసారి ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ ఉండటంతో కాంగ్రెస్ టికెట్ కోసం ఆశావహుల సంఖ్య ఎక్కువగా ఉన్నది. నామినేషన్ వేసిన వారిలో గెలుపు గుర్రాలకే పార్టీ టికెట్ ఇచ్చేలా అధిష్టానం పలుమార్లు అంతర్గతంగా సర్వేలు నిర్వహించుకున్నది సర్వేల ఆధారంగానే 13 వార్డుల్లో టికెట్లను కేటాయిస్తున్నారు. ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మంథని మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగిరే విధంగా పకడ్బందీగా ప్రణాళికలు పార్టీ నాయకత్వం చేపట్టింది.

## మిషన్ 10తరగతి పోస్టర్ ఆవిష్కరించిన.ఎస్ఐ రమేష్



**ఓదెల,ప్రభాత వార్త:**

ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన ఖమిషన్ 10వ తరగతి పోస్టర్ ను పోత్కపల్లి శీ। దీకొండ రమేష్ పోస్టర్ విడుదల చేసారు కనగర్తి గ్రామంలోని దాసరి పద్మ హమ్మయ్య జిల్లా ఉన్నత పాఠశాల లో పెద్దపల్లి బిసి జేఏసీ దాసరి ఉష ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు మిషన్ 10వ తరగతి కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోత్కపల్లి శీ। దీకొండ రమేష్ మాట్లాడుతూ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన మిషన్ 10వ తరగతి కార్యక్రమం ఎంతో అభినందనీయకరమని అన్నారు. ఓదెల మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి విద్యార్థులు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వాళ్ల చేపట్టిన మిషన్ టెన్త్ క్లాస్ స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థుల కోసం 5 లక్షలు, ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పెద్దపల్లి బిసి జేఏసీ దాసరి ఉష మాట్లాడుతూ చదువుతోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని,ప్రతిభావంతులైన విద్యార్థులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన మిషన్ 10వ తరగతి కార్యక్రమం గొప్ప ప్రోత్సాహమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం రూ.2.2 కోట్ల నగదు బహుమతులను విద్యార్థులకు అందజేయనున్నారు. రాష్ట్రంలో మొట్ట మొదటి స్థానాన్ని పొందిన విద్యార్థికి రూ.5 లక్షలు,రెండవ స్థానానికి రూ.3 లక్షలు,ప్రతి జిల్లా టాపర్ కు రూ.2 లక్షలు,119 అసెంబ్లీ ప్రతి నియోజకవర్గ టాపర్ కు రూ.1 లక్ష చొప్పున, అలాగే 612 మండలాలలో టాపర్లకు రూ.10 వేల చొప్పున నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రమేష్, గ్రామ సర్పంచ్ చొప్పరి సంధ్యారాణి, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ లు షబ్బీర్, గరిగంటి సుమలత, సేల్స్ ఆఫీసర్ ఫణి సుదర్శన్,బండ రాజు, బిసి సంఘం జిల్లా అధ్యక్షులు బండ నికిల్, బండ శ్రీను,అరుణ పాల్గొన్నారు.

## ప్రత్యేక పశువైద్య శిబిరాలు

**ముత్తారం, ప్రభాతవార్త:**

మండలంలో ఈ నెల 6న నిర్వహించనున్న ప్రత్యేక పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఇన్ఛార్జి పశువైద్యాధికారిని కల్యాణి సూచించారు. జాతీయ సేవా పథకంలో భాగంగా హైదరాబాద్ పశువైద్య విశ్వ విద్యాలయం, పశు వైద్య కళాశాల, జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 1 నుంచి 7 వరకు జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాల్లో ఈ ప్రత్యేక పశు వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా 6న మండలంలోని సీతంపేట, శుక్రవారంపల్లి గ్రామాల్లో ఈ శిబిరాలు కొనసాగుతాయని, పశువుల నిర్వహకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఖరారు



**మంథని ప్రభాతవార్త ;**

మంథని మున్సిపల్ ఎన్నికల లో భాగంగా సోమవారం రాతి 13వార్డు లకు 7వార్డు ల అభ్యర్థుల పేర్లు ఖరారు చేసి బి ఫారం అంది చారు. వీరిలో 1వ వార్డు లో కుర్ర లింగయ్య, 2వ వార్డులో నూకల కమల్,4వ వార్డు లో ఎరుకల రమేష్,6వ వార్డు లో పోలు శివ, 10వ వార్డు లో పెంటరీ రాజు,11వ వార్డు లో ఒడ్నల శ్రీనివాస్,12వ వార్డు లో వేముల లక్ష్మి లకు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్, మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న బి ఫారం లు అందించారు. మిగిలిన 6వార్డు ల అభ్యర్థులకు నేడు అందించనున్నారు.

## రోడ్డు భద్రతపై ఆటో డ్రైవర్ల కు అవగాహన.



**ఓదెల,ప్రభాత వార్త:**

మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో సోమవారం ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలపై కౌన్సిలింగ్ ఇచ్చారు ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక మంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని, వాటిని తగ్గించడంలో వాహనదారుల పాత్ర కీలకమన్నారు ముఖ్యంగా ఆటో డ్రైవర్లు ప్రయాణికుల భద్రతకు పూర్తి బాధ్యత వహించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపకూడదని ఓవర్‌లోడింగ్ చేయరాదని వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని చెప్పారు అలాగే వేగ నియంత్రణ, సిగ్నల్ నియమాలు పాటించు అంశాలపై వివరించారు చిన్నపాటి నిర్లక్ష్యమే పెద్ద ప్రమాదానికి దారితీస్తుందని హెచ్చరించారు రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకుంటే ప్రమాదాలను చాలా వరకు నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు చురుకుగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని ఎస్సై రమేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్ సంఘ నాయకులు డ్రైవర్లు పాల్గొన్నారు.

## నిర్దేశిత లక్ష్యాయాలను భద్రతతో సాధించాలి

**రామగిరి ప్రభాతవార్త**

నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను భద్రత తో సాధించాలని అడ్రియాల ప్రాజెక్టు ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు.ఈ సందర్భంగాసోమవారం,బొగ్గు ఉత్పత్తి వివరాలను ఆయన ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. వారు మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ లో లాంగ్ వాల్ ప్యానల్ సాల్వేజింగ్ పనులు కొనసాగుతు న్నాయని, ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించడానికి కృషి చేయాలని అన్నారు.

## అందరి సహకారంతో ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దుతా



**రామగిరి ప్రభాతవార్త**

గ్రామ ప్రజలందరికీ సహకారంతో గ్రామాన్ని ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్ది గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచి రేండ్ల శారద కుమారస్వామి అన్నారు. సోమవారం కల్వచర్ల గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సంఘ భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించడం, అంగన్వాడి కేంద్రాలు ఏర్పాటు చేయడం, విద్య , వైద్యం, రోడ్ల నిర్మాణం, పారిశుధ్య నిర్వహణ లోపం లేకుండా తగిన చర్యలు, రానున్న వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, గ్రామసభలో పేర్కొన్నారు. ఈ గ్రామ సభకు ముఖ్యఅతిథిగా రామగిరి ఎస్సై శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో ఇటీవల తరచూ దొంగతనాలు జరుగుతున్నాయని కావున గ్రామంలో కొత్త వ్యక్తులు సంచరిస్తే తమ దృష్టికి తీసుకురావాలని, దొంగతనాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇందుకోసం గ్రామంలో సీసీ కెమెరాలు దాతల సహాయంతో ఏర్పాటు చేయడం, పోలీస్ పెట్రోలింగ్ చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అలాగే గంజాయి, డ్రగ్స్ వల్ల యువత భవిష్యత్ నాశనం అవుతుందని, వాటికి దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ స్వామి, మిషన్ భగీరథ ఏఈ శృతి, ఏఈ ఓ అరవింద్, కార్యదర్శి, శ్రీధర్, జిపిఓ తిరుపతమ్మ, ఎం ఎల్ హెచ్, పి దేవేందర్ రెడ్డి, లైన్మెన్ శ్రీనివాస్, ఏఎన్ఎం తార, మాజీ సర్పంచ్ బొల్లవరం భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి పట్టం కట్టండి..

**ప్రపెద్దపల్లి, ప్రభాతవార్త:**



పట్టణ ప్రగతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించాలని శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు కోరారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని 12, 29, 31వ వార్డుల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. ముందుగా సాగర్ రోడ్డు కంచేర బావి సమీపంలోని హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, ఆయా వార్డుల కాంగ్రెస్ అభ్యర్థులు దొడ్డుపల్లి జగదీష్, ఇల్లందుల రజనీ కృష్ణమూర్తి, మంథని నర్సింగ్‌లను ఫిబ్రవరి 11వ తేదీ బుధవారం జరగబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గత బి.ఆర్.ఎస్ పాలకులు పట్టణ అభివృద్ధిని విస్మరించి దోపిడీలకు పాల్పడ్డారని, వారి వైఫల్యాలను ప్రజలు గమనిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే కోట్ల రూపాయల నిధులతో పెద్దపల్లి ముఖచిత్రాన్ని మార్చేశామని, నియోజకవర్గంలో కొత్త బస్సు డిపో, బైపాస్ రోడ్డు, కోర్టు భవనం, ఆసుపత్రి ఆధునీకరణ వంటి భారీ ప్రాజెక్టులను చేపట్టినట్లు వివరించారు. ముఖ్యంగా రూ. 77.50 కోట్లతో పట్టణ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఇందులో భాగంగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వాటర్ ట్యాంకులు మరియు ఇండోర్ స్టేడియం నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని, అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే అధికార పార్టీ కౌన్సిలర్లనే ఎన్నుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థులతో పాటు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి రైతు ఎరువుల యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నర్సంపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



ప్రతి ఒక్క రైతు ఎరువుల యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి జిల్లా వ్యవసాయ అధికారిణి అనురాధ అన్నారు. సోమవారం నర్సంపేట ప్యాక్స్ లో ఎరువుల యాప్ ద్వార యూరియా విక్రయాలను పరిశీలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎరువుల యాప్ ఎలా ఉందీ అని అక్కడ ఉన్నా రైతులను అడిగితెలుసు కున్నారు. సెల్ ఫోన్ ఉపయోగించే ప్రతి రైతు ఎరువుల యాప్ ను ఇన్ స్టాల్ చేసుకోని యూరియా బుక్ చేసుకోవాలన్నారు. ఫోన్ అందుబాటులో లేని రైతులు ప్యాక్స్ కానీ ప్రైవేట్ షాప్‌కి కానీ వారి ఆధార్ కార్డ్ తీసుకుని వెళితే అక్కడ ఉన్నా ఏఈవో కానీ వాలెంటర్ మీకు బుకింగ్ చేసుకోవడంలో సహాయం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కృష్ణకుమార్, ఏఈవోలు త్రివేణి, వినయ్కర్ సొసైటీ సభ్యులు రైతులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి గ్రామస్తుల చేయూత



ఖానాపురం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

ఖానాపురం గ్రామానికి చెందిన తూనం శంకర్ అనారోగ్యంతో బాధపడుతూ అకాల మరణం చెందగా శోకసముద్రంలో ఉన్న కుటుంబానికి ఖానాపురం గ్రామస్తులు, యువత అండగా నిలబడి గ్రామస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిధి రూ. 1,08001 రూపాయలను బాధిత కుటుంబ సభ్యులకు చెక్కును స్థానిక సర్పంచ్ దాసరి రమేష్ గ్రామస్తులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గుండ్లపల్లి విజయ్ అజహర్, వడ్డే రాజశేఖర్, జాకీర్ హుస్సేన్, డెంకల వెంకటేశ్వర్లు, మచ్చిక అశోక్ గంగాపురం రమేష్, ముడుసు రమేష్, వడ్డే వెంకటేష్, మర్రి రామస్వామి, బోడ దేవా, తరాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపురంలో సాదారణ సర్వసభ్య సమావేశం



ఖానాపురం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

ఖానాపురం గ్రామపంచాయతీ సాధారణ సర్వసభ్య సమావేశం సర్పంచ్ దాసరి రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు అంశాలను తీర్మానం చేశారు. గ్రామంలో ప్రతివారం శుక్రవారం అంగడి నిర్వహించాలని, ఇందులో కూరగాయలు, గొర్లు, బర్లు అమ్మకాలు కొనుగోలు జరిగేలా గ్రామస్తులు సహకరించాలని తీర్మానం చేశారు. సిసి రోడ్లకు ఇరువైపులా మట్టి లేకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే మట్టి తరలించి ప్రమాదాలను అరికట్టాలని తీర్మానం చేశారు. పైపులైన్ల లీకేజీలు లేకుండా ప్రజలందరికీ మంచినీటిని అందించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సుప్రజా ఉప సర్పంచ్ ఉప్పు రాజు, వార్డు సభ్యులు పల్నాటి నిర్మల, కామిశెట్టి లక్ష్మి శాఖమూరీ ముఖేష్, గుండ్లపల్లి విజయ్, వేములపల్లి వెంకటప్రసాద్ రావు, చలికంటి మల్లికార్జున్, భూక్య స్రవంతి, ఈలపొంగు కొమురమ్మ, అరిఫా, తోటకూరి సంధ్య, ఎండి ఆజహార్, గుండ్లపల్లి మంజుల, జూనియర్ అసిస్టెంట్ రాములు బిల్ కలెక్టర్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్‌లో బీజేపీ ఎన్నికల శంఖారావం



జూలపల్లి, ప్రభాతవార్త:

సుల్తానాబాద్ మున్సిపల్ ఎన్నికల వేళ రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్న నేపథ్యంలో, సోమవారం పట్టణంలో కీలక భేటీ నిర్వహించారు. ఈ క్రమంలో మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జిగా విచ్చేసిన బీజేపీ ఫైర్ బ్రాండ్ నేత రాణి రుద్రమ్మ, జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డిని పార్టీ శ్రేణులు ఘనంగా కలిశారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉపసర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు దావు సంపత్ రెడ్డి పాల్గొని తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. పట్టణాభివృద్ధి, రాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై వార్డు మెంబర్ మడ్డి నరేష్, బీజేపీ సీనియర్ నాయకులు సంగెం వేణుగోపాల్, ఎల్లంకి రాజన్నలు తమ అభిప్రాయాలను నేతలతో పంచుకున్నారు. రాణి రుద్రమ్మ పర్యటనతో స్థానిక కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నెలకొనగా, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పార్టీని బలోపేతం చేయాలని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని ఈ సందర్భంగా చర్చించారు. ముఖ్యంగా సంపత్ రెడ్డి నాయకత్వంలో స్థానిక ప్రజాప్రతినిధులు బీజేపీ వైపు మొగ్గు చూపడం విశేషమని, ఇది పార్టీ విజయానికి దోహదపడుతుందని సీనియర్ నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు. ఐక్యమత్యంతో పనిచేసి సుల్తానాబాద్ గడ్డపై కమలం వికసించేలా శక్తివంచన లేకుండా కృషి చేస్తామని నాయకులు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

## చలో ఢిల్లీకి తరలాలి

నడిగూడెం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

:సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ఈనెల 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. సమస్యల సాధనకు ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరారు. 398 టీచర్ల ఇంక్రిమెంట్లను పదవి విరమణ సమయం వరకైనా మంజూరు చేయాలన్నారు. సర్వీస్ రూల్స్ విషయంలో ప్రభుత్వము స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలన్నారు. చలో ఢిల్లీ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు తరలివచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమం విజయవంతానికి ఉపాధ్యాయ సంఘాలు పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నాయి.

## రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణించాలి.....

. కోదాడ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :

మార్చి నెలలో ఖమ్మంలో జరిగే విశ్రాంత ఉద్యోగుల రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో రాణించి ప్రథమ స్థానంలో నిలవాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. సోమవారం స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనం పక్కన ఖాళీ స్థలంలో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు సన్నద్ధమయ్యేలా ఏర్పాటుచేసిన షటిల్, టెన్నికాయిట్ కోర్టులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షటిల్, టెన్నికాయిట్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఈ కోర్టును సద్వినియోగం చేసుకొని రాష్ట్ర స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు, రఘు వరప్రసాద్, వీరబాబు, జానయ్య, భ్రమరాంబ, యజ్దాని, బిక్షం, భూపాలరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, బాలేమియా, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ ఫోరం అధ్యక్షుడిగా సైదులు

నడిగూడెం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :

సోషల్ ఫోరం సూర్యాపేట జిల్లా అధ్యక్షునిగా మండలం లోని తెల్ల బల్లి హైస్కూల్ సోషల్ స్కూల్ అసిస్టెంట్ వేముల సైదులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయనను ఎన్నుకున్నారు. జిల్లా కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శిగా కొప్పుల కిరణ్, కోశాధికారిగా సుదర్శన్ రావు, ఉపాధ్యక్షులుగా సైదులు , వీరారెడ్డి నాగమణి సోమయ్య కార్యదర్శిగా ఎండి హమీద్ ,సత్యనారాయణ, జ్యోతి లు ఎన్నికైనట్లు ఆయన పేర్కొన్నారు. సోషల్ ఫోరం జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన సైదులును పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ పద్మ, అభినందించారు.

## ముస్త్యాల క్రికెట్ టోర్నీ ప్రారంభం



రామగిరి, ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు క్రీడలు ఒక గొప్ప వేదిక అని ముస్త్యాల మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు పేర్కొన్నారు. సోమవారం ముస్త్యాల గ్రామంలో యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను ఆమె ఉత్సాహంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఆమె ప్రత్యేక చొరవ చూపి, టోర్నీలో పాల్గొనే ప్రతి టీమ్‌కు క్రికెట్ బ్యాట్లను పంపిణీ చేశారు. క్రీడలు కేవలం వినోదం కోసమే కాకుండా, శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి ఎంతగానో తోడ్పడతాయని ఆమె కొనియాడారు. యువతను మరింత ఉత్సాహపరిచేందుకు ఈ టోర్నమెంట్‌లో ఆకర్షణీయమైన నగదు బహుమతులను కూడా ప్రకటించారు. విజేతగా నిలిచిన జట్టుకు ప్రథమ బహుమతిగా 1000 రూపాయలు, ద్వితీయ బహుమతిగా 500 రూపాయలు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో, క్రమశిక్షణతో ఆడి తమ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని లావణ్య నాగరాజు ఆకాంక్షించారు. ముస్త్యాల యువత ఇలాంటి క్రీడా కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమని ఆమె ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువజన సంఘాల సభ్యులు, గ్రామస్తులు మరియు పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ గార్డులకు టార్చిలైట్లు, ఫైబర్ లాఠీలు

గోదావరిఖని ,ప్రభాతవార్త;



సింగరేణి ఆర్జీ-1 ఎస్ అండ్ పీసీ విభాగంలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకు టార్చిలైట్లు, ఫైబర్ లాఠీలు అందజేశారు. ఆర్జీ-1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ సోమవారం తన కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఈ సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఆర్జీ-1 ఎస్ అండ్ పీసీ విభాగ కార్యదర్శి రెడ్డి వెంకట్ స్వామి మాట్లాడుతూ, చెక్‌పోస్టుల వద్ద ఆధునిక వసతులు, ఫర్నిచర్ ఏర్పాటు చేయాలని, అలాగే సెక్యూరిటీ గార్డులకు అవసరమైన టార్చిలైట్లు, ఫైబర్ లాఠీలు, దుస్తుల సామగ్రి ఇవ్వాలని గతంలో యాజమాన్యానికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఆ విజ్ఞప్తికి స్పందించి యాజమాన్యం సౌకర్యాలు కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. చెక్‌పోస్టుల వద్ద ఫర్నిచర్ ఏర్పాటు చేయడంతో పాటు భద్రతా సిబ్బందికి అవసరమైన సామగ్రి అందజేసిన జనరల్ మేనేజర్‌కు ఏఐటీయూసీ పక్షాన, సిబ్బంది తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే సెక్యూరిటీ సిబ్బంది సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్న ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డికి కూడా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఇన్‌స్పెక్టర్లు చంద శ్రీనివాస్, మహ్మద్ అక్బర్ అలీ, జమేదార్లు బి. తిరుపతి, మురళీకృష్ణ, బోయిన ఓదెలు, శ్రీనివాస్, మొండయ్య, కె. సదానందం, ఇంటెలిజెన్స్ టీం సభ్యులు రాధాకృష్ణ, మధు, తిరుపతి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం

నడిగూడెం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారము ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, జంతు శాస్త్రం సబ్జెక్టులకు సంబంధించి ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించారు.